తెలుగు దినపత్రిక
# సిరి
People's Voice
వార్త పత్రిక
RNI TG TEL/ 26/A0381
19-09-2026
శనివారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 221
PUBLISHED FROM HYDERABAD
పేజీలు-8 వెల:రూ.4 /–

తెలుగు దినపత్రిక
సిరి People's Voice
RNI:TGTEL/26/A0381
siridailynews@gmail.com
/siridailynews
@siridailynews
విలేకరులు కావలెను
ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.
99897 78881, 7702344303, 9440451575

## 22ఏ భూముల వివాదాల పరిష్కారానికి
# హైలెవల్ కమిటీ

- ముగ్గురు సీనియర్ అధికారులతో కమిటీ ఏర్పాటు
- సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్‌కు చైర్మన్ బాధ్యతలు
- పాపిరెడ్డి, రాజీవ్ గాంధీ హనుమంతు సభ్యులుగా నియామకం
- భూ బాధితుల సమస్యల పరిష్కారానికి విధివిధానాల రూపకల్పన
- కల్వకుంట్ల కుటుంబం భూములపై అసెంబ్లీలో సీఎం రేవంత్ వ్యాఖ్యలు
- రేవంత్ కుటుంబ భూముల లెక్కలూ బయటపెడతామన్న కేటీఆర్, హరీశ్‌రావు



**హైదరాబాద్, సెప్టెంబర్ 18:**
తెలంగాణలో వివాదాస్పదంగా మారిన 22ఏ నిషేధిత భూముల సమస్య పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి

మిగతా 2వ పేజీలో..



# దానం నాగేందర్‌పై అనర్హత వేటు

## ఖైరతాబాద్ ఎమ్మెల్యే పదవి నుంచి దానం నాగేందర్ తొలగింపు

- స్పీకర్ ట్రైబ్యునల్ ఉత్తర్వులను కొట్టివేసిన హైకోర్టు
- జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి. ఎం.మొహియుద్దీన్ ధర్మాసనం తీర్పు
- ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండానే కాంగ్రెస్ నుంచి లోక్‌సభకు పోటీ
- ఖైరతాబాద్ స్థానం ఖాళీ అయినట్లు స్పీకర్, ఈసీకి హైకోర్టు సమాచారం
- తీర్పుపై స్టే కోరిన దానం తరఫు న్యాయవాదుల అభ్యర్థన తిరస్కరణ

**హైదరాబాద్, సెప్టెంబర్ 18:**
ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేస్తూ తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలిచిన దానం.. ఎమ్మెల్యే పదవికి, పార్టీకి రాజీనామా చేయకుండానే 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ జరిపిన ధర్మాసనం శుక్రవారం తీర్పు ఇచ్చింది.

**స్పీకర్ నిర్ణయం తప్పుబాటు**
దానం పార్టీ ఫిరాయింపునకు పాల్పడలేదంటూ స్పీకర్ ట్రైబ్యునల్ మార్చి 11న ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ కౌశిక్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డిలు హైకోర్టును ఆశ్రయించారు. పార్టీ ఫిరాయింపులకు సంబంధించిన ఆధారాలను స్పీకర్‌కు సమర్పించినప్పటికీ వాటిని పరిగణనలోకి తీసుకోలేదని

మిగతా 2వ పేజీలో..

## తెలంగాణ ఆర్టీసీలో మోగిన ఎన్నికల
# నగారా..

- గుర్తింపు సంఘం ఎన్నికలకు షెడ్యూల్ విడుదల
- అక్టోబర్ 9న సీక్రెట్ బ్యాలెట్ పద్ధతిలో పోలింగ్ నిర్వహణ
- అక్టోబర్ 17న వెలువడనున్న ఎన్నికల ఫలితాలు
- ఎన్నికలు అవసరం లేదని సంఘాలు పట్టుబట్టినా ఎన్నికల వైపే మొగ్గుచూపిన ప్రభుత్వం



OFFICE OF THE RETURNING OFFICER & JOINT COMMISSIONER OF LABOUR, HYDERABAD (TWIN CITIES)

Proc.No.B/946/2026 Dated:18-09-2026

Sub:- Code of Discipline – Recognition of Union in TSRTC - Conduct of verification / secret ballot elections to determine majority Union in Telangana State Road Transport Corporation under Clause (3) and Clause (6) - Secret Ballot elections on 09.10.2026 - Election Schedule – Issued -Reg.

SCHEDULE

| | | |
|---|---|---|
| 1. | 21-09-2026 | Submission of willingness by unions to contest under Clause (3) or Clause (6) or both. |
| 2. | 22-09-2026. | Furnishing of Draft Voters list by the Depot Managers to the Deputy Returning Officers (DCLs) of the respective Districts and calling objection from the unions |
| 3. | 24-09-2026 | Filing of objections before the Deputy Returning Officers (DCLs) of the respective Districts. |
| 4. | 25-09-2026 | Finalization of objections raised by unions in consultation with the DM / Unit of the respective Districts. |
| | | Furnishing of Final Voters List to the contesting unions through the Deputy Returning Officers (DCLs) of the respective Districts. |
| 5. | 26-09-2026 | Allotment of Symbols. |
| 6. | 26-09-2026 | Submission of Final Voters list to the Returning Officer by concerned Deputy Returning Officers(DCLs) of the respective Districts |
| 7. | 29-09-2026 | Unions to collect Dummy ballot papers from concerned Deputy Returning Officers(DCLs) of the respective Districts |
| 8. | 09-10-2026 | Date of Polling From 5:00AM to 6:00PM |
| 9. | 14-10-2026 & 15-10-2026 | Postal Ballot election. |
| 10 | 17-10-2026 | Declaration of results. |

Returning Officer & Joint Commissioner of Labour Hyderabad (Twin Cities)

# హైకోర్టు తీర్పు ప్రజాస్వామ్య విజయం

2

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు

# చెరువు కబ్జా చేసి
## చేపల చెరువులుగా మార్చారు!



- ఇద్దరు విద్యుత్ శాఖ డీఈఈలపై అసెంబ్లీలో సంచలన ఆరోపణలు
- 20 ఎకరాల చెరువును కబ్జా చేశారన్న తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్
- బాధ్యులైన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకుంటాం

2

# ఫార్ములా ఈ రేసుపై తప్పుడు కేసులు

- హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచేందుకే రేస్ నిర్వహించాం
- అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అసత్య ఆరోపణలు
- కేసులకు భయపడేది లేదు.. న్యాయవ్యవస్థపై నమ్మకం ఉంది
- ఎప్పుడు పిలిచినా విచారణకు హాజరవుతా: కేటీఆర్
- టార్గెట్ కేసీఆర్‌గానే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శ
- లక్ష కోట్ల ఆస్తులుంటే రూ.1,000 కోట్లకే తీసుకోండి అంటూ సవాల్



2

# ఎర్రవల్లి పరిధిలో 388 ఎకరాల్లో సర్వే ముమ్మరం

- నాలుగు బృందాలుగా రంగంలోకి సర్వేయర్లు
- 325 సర్వే నంబర్ లో హద్దుల పరిశీలన
- ఎర్రవల్లి 325 సర్వే నంబర్ భూములపై ఉత్కంఠ

**మర్కుక్,ప్రజాతంత్ర,సెప్టెంబర్ 18:**
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్ హౌస్ పరిధిలోని భూములపై రెవెన్యూ అధికారులు సర్వేను ముమ్మరం చేశారు.మర్కుక్ మండలం 325 సర్వే నంబర్ పరిధిలోని 388 ఎకరాల భూమిలో బుధవారం సర్వేయర్లు నాలుగు బృందాలుగా

మిగతా 2వ పేజీలో..



# సమన్వయంతో పనిచేయండి

- ఖేలో ఇండియా గేమ్స్‌ను విజయవంతం చేయండి
- గేమ్స్ నిర్వహణపై సీఎస్ ఉన్నతస్థాయి సమీక్ష

2






# సభను అగౌరవపరిచిన బీఆర్ఎస్

- శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు
- సమావేశాలకు రాకూడదనే ఉద్దేశంతోనే నిబంధనల ఉల్లంఘన
- స్పీకర్ ను దూషించడం అప్రజాస్వామికం
- మాక్ అసెంబ్లీ దుర్మార్గమైన చర్య
- భూకబ్జాలపై హైపవర్ కమిటీ... నెల రోజుల్లో నివేదిక
- నిరవధికంగా వాయిదా పడిన అసెంబ్లీ

3

# ఎల్‌నినో అధిగమించేందుకు ముందస్తు కార్యాచరణ

- తాగునీటికే తొలి ప్రాధాన్యం
- రికార్డు స్థాయిలో 19,543 మెగావాట్ల విద్యుత్ డిమాండ్‌ను తీర్చాం
- వర్షాభావ పరిస్థితులతో వరి సాగు 18% తగ్గుదల
- ప్రత్యామ్నాయ పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యం
- 'తెలంగాణ జలసిరి'తో భూగర్భ జలాల పునరుద్ధరణకు చర్యలు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



3

## ఉప ఎన్నిక వచ్చినా సిద్ధమే: దానం నాగేందర్



**హైదరాబాద్, సెప్టెంబర్ 18:**
ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ హైకోర్టు తీర్పుపై తొలిసారిగా స్పందించారు. న్యాయస్థానం ఇచ్చిన తీర్పును పూర్తిగా స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఒకవేళ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు జరిగితే పోటీ చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు.

**ఉప ఎన్నిక వచ్చినా పోరాటం**
ప్రజాక్షేత్రంలో ఎన్నికల్లో పోటీ చేయడం తనకు కొత్తేమీ కాదని దానం నాగేందర్ అన్నారు. రాజకీయ పోరాటాల్లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొని విజయం సాధించడం తనకు అలవాటేనని వ్యాఖ్యానించారు. భవిష్యత్‌లో ఎలాంటి పరిణామాలు ఎదురైనా చట్టబద్ధంగా, రాజకీయంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

**సుప్రీంకోర్టుకు వెళ్లే ఆలోచన లేదు**
హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ ప్రస్తుతానికి సుప్రీంకోర్టును ఆశ్రయించే ఆలోచన లేదని దానం నాగేందర్ స్పష్టం చేశారు. తనపై అనర్హత వేటు పడే అవకాశం ఉన్నప్పటికీ తాను ఆందోళన చెందడం లేదన్నారు. నియోజకవర్గ ప్రజల మద్దతు తనకు ఎప్పుడూ ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.

## హైకోర్టు తీర్పు ప్రజాస్వామ్య విజయం

**హైదరాబాద్, ప్రజాతంత్ర, సెప్టెంబర్ 18 :**
ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్టీ ఫిరాయింపు వ్యవహారంలో హైకోర్టు ఇచ్చిన చారిత్రక తీర్పును బీజేపీ స్వాగతిస్తోందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు అన్నారు. బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు నాగేందర్‌ను అనర్హుడిగా ప్రకటించడమే కాక ఒక పార్టీపై గెలిచి మరో పార్టీ తరపున నామినేషన్ వేసిన నాటినుంచే ఆ అనర్హత వర్తిస్తుందని పేర్కొనడం, స్పీకర్ నిర్ణయాన్ని పక్కనపెట్టడం అత్యంత కీలక పరిణామమని పేర్కొన్నారు. ఈ విజయం నైతికంగా, చట్టపరంగా రాజ్యాంగానికి లభించిన తిరుగులేని గెలుపని కొనియాడారు. చేతిలో రాజ్యాంగ పుస్తకం పట్టుకుని నీతులు చెప్పే రాహుల్ గాంధీ తన తండ్రి రాజీవ్ గాంధీ తెచ్చిన 10వ షెడ్యూల్ (పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం) మార్గదర్శకాలను స్వయంగా విస్మరించడం హాస్యాస్పదమని విమర్శించారు. గతంలో బీఆరఎస్ ప్రభుత్వం ఏ విధంగానైతే పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిందో నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో వెళ్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టు తాజా తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వ అనైతిక విధానాలకు చెంపపెట్టు అని, నైతికంగా, చట్టపరంగా, రాజ్యాంగబద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా ఓడిపోయిందని స్పష్టం చేశారు. అంతేకాక స్పీకర్ నిర్ణయం తప్పని న్యాయస్థానంలో తేలిపోయిందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై నిజమైన గౌరవం ఉంటే ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి ఫిరాయించిన ఎమ్మెల్యేలందరూ తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని రామచందర్ రావు డిమాండ్ చేశారు. వారు ఏ పార్టీలో చేరారో అదే పార్టీ గుర్తుపై మళ్లీ పోటీ చేసి ప్రజాక్షేత్రంలో ప్రజాతీర్పును పొంది గెలవడమే నిజమైన రాజ్యాంగ స్ఫూర్తి అని తేల్చిచెప్పారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడే దిశగా వెలువడిన ఈ తీర్పు ప్రజాస్వామ్యానికే గర్వకారణమని ఆయన పునరుద్ఘాటించారు.

## ఎర్రవల్లి పరిధిలో 388 ఎకరాల్లో సర్వే ముమ్మరం

**మొదటిపేజీ తరువాయి**
జిల్లా సర్వేయర్ అనిల్, శంకర్, డివిజన్ సర్వేయర్ వంశీ, మండల సర్వేయర్ ప్రజ్వల సర్వే చేపట్టారు. ఫీల్డ్ లో సర్వే చేస్తుండగా మర్కుక్ తహసీల్దార్ కార్యాలయంలో మరికొందరు సర్వేయర్లు ఉంటూ ఫీల్డ్ లో ఉన్న బృందాలకు ఎప్పటికప్పుడు గైడెన్స్ ఇస్తూ సమాచారం సేకరించారు.ఈ సర్వేలో ప్రభుత్వ ఉన్నతాధికారులు నేరుగా పాల్గొనలేదు.325 సర్వే నంబర్ లో మొత్తం 388ఎకరాల భూమి ఉంది.ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన రైతులు మాట్లాడుతూ 325 సర్వే నంబర్ లో కేసీఆర్ పేరు మీద గానీ, ఆయన కబ్జా చేసింది గానీ ఇంచు కూడా లేదు అని,అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడింది తప్పు అని చెప్పారు. మరికొందరు రైతులు 325 సర్వే నంబర్ పరిధిలో దాదాపు 80 నుండి 90 ఎకరాల్లో చెరువు తవ్వించి దానికి పాండురంగ డ్యాం అని నామకరణం చేశారని, ఆ చెరువు కింద భూములు కోల్పోయిన తమకు ఇంకోచోట భూమి ఇప్పిస్తానని చెప్పి ఇప్పటివరకు ఇప్పించలేదని ఆరోపించారు. 325 సర్వే నంబర్ లోని లావణి పట్టా భూములు 388 ఎకరాలను తమ పేరు మీద శాశ్వతంగా పట్టా చేయాలని, తమ ఆధీనంలో ఉన్న భూముల జోలికి రావద్దని రైతులు సర్వే బృందాలకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సర్వే అధికారులు సేవ్య నాయక్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ 325 సర్వే నంబర్ లో ప్రభుత్వ భూమి పూర్తి విస్తీర్ణం 388.5 గుంటల భూమి ఇది మూడు గ్రామాల శివారులను శివార్ వెంకటాపూర్,వరదరాజపూర్ ఎర్రవల్లి ఆనుకొని ఉన్నదని,ఎర్రవల్లి భూమిని సర్వే చేయమని అధికారులు ఆదేశించారని తెలిపారు. ఈ సందర్భంగా సర్వే బృందాలు ఇక్కడికి చేరుకొని నాలుగు బృందాలుగా ఏర్పడి డిజిపిఎస్ రోవర్తో సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం రి సర్వే చేయమని చెప్పడంతో డీజిపిఎస్ టెక్నాలజీతోనే నిర్వహిస్తున్నామని, ప్రతిది క్షుణ్ణంగా శాటిలైట్ ద్వారా పాయింట్లు తీసుకోవడం జరిగింది. దీని పూర్తి మ్యాపు తయారు చేసిన తర్వాత దీంట్లో వచ్చిన చెరువు,కెనాల్ సాగుకు ఉపయోగపడని భూమి, ఉపయోగపడే భూమి ఎంత ఉన్నది అనేది దాని మీద పూర్తి సమాచారం కొరకు ఈ సర్వే నిర్వహిస్తున్నాం అని,రైతులు ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా సర్వేకు సహకరిస్తున్నారని తెలిపారు.

## సమన్వయంతో పనిచేయండి

**హైదరాబాద్, ప్రజాతంత్ర, సెప్టెంబర్ 18 :**
రాష్ట్రంలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయంతో కృషి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. డిసెంబర్ 11 నుండి 22వ తేదీ వరకు జరిగే ఖేలో ఇండియా యువజన క్రీడల ఏర్పాట్లపై సచివాలయంలో శుక్రవారం ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఎస్ సంజయ్ జాజు మాట్లాడుతూ హైదరాబాద్‌తోపాటు హన్మకొండ, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్ నగర్, ఖమ్మం జిల్లాల్లో ఈ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. 18 ఏళ్ల లోపు వయస్సు ఉన్న క్రీడాకారులు పాల్గొనే ఈ క్రీడా పోటీలు దేశంలో జాతీయ క్రీడల అనంతరం అంతే ప్రాధాన్యత ఉన్న పోటీలని, మొత్తం 27 ఈవెంట్స్‌లో దాదాపు 6,050 మంది క్రీడాకారులు పాల్గొంటారని వివరించారు. వీటిలో 14 వ్యక్తిగత క్రీడా విభాగాలు, 6 విభాగాలు టీమ్ ఈవెంట్లు, మరో ఆరు ఇతర క్రీడా ఈవెంట్లు ఉంటాయన్నారు. ఈ ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి చైర్మన్‌గా, క్రీడా శాఖ మంత్రి కోచైర్మన్‌గా మొత్తం 18 మందితోకూడిన ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటు చేశామని వెల్లడించారు. దీంతోపాటు 28 మంది ఉన్నతాధికారులతో కూడిన ఎగ్జిక్యూటివ్ కమిటీ, మరో 18 ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశామని సంజయ్ జాజు వెల్లడించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, స్పోర్ట్స్ కార్పొరేషన్ ఎండీ సోని బాలాదేవి, కళాశాల, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ దేవసేన, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, ఐటి శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి, రైతు డిస్కమ్ ఎండీ ముషారఫ్ అలీ, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ తదితర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# దానం నాగేందర్‌పై అనర్హత వేటు

**మొదటిపేజీ తరువాయి**
వారు వాదించారు. ఈ పిటిషన్లపై విచారణ అనంతరం స్పీకర్ నిర్ణయాన్ని హైకోర్టు తప్పుబట్టింది. ఆగస్టు 21న తీర్పును రిజర్వ్ చేసిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌ల ధర్మాసనం శుక్రవారం తీర్పు వెలువరించింది.
ఈ తీర్పుతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయినట్లు స్పీకర్, ఎన్నికల సంఘానికి హైకోర్టు సమాచారం ఇచ్చింది. దీంతో రాష్ట్ర రాజకీయాల్లో ఈ వ్యవహారం కీలక పరిణామంగా మారింది.

**స్టేకు హైకోర్టు నిరాకరణ**
తీర్పు అమలుపై స్టే విధించి, సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు సమయం ఇవ్వాలని దానం నాగేందర్ తరపు న్యాయవాదులు కోరారు. ఎమ్మెల్యేను వెంటనే పదవి నుంచి తొలగిస్తే నియోజకవర్గ ప్రజలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని కోర్టుకు తెలిపారు. అయితే ఈ అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది.

**తీర్పును స్వాగతించిన బీజేపీ**
దానం నాగేందర్ అనర్హతపై హైకోర్టు తీర్పును బీజేపీ స్వాగతించింది. ఒక పార్టీ తరపున గెలిచి మరో పార్టీలో కొనసాగడాన్ని ప్రశ్నిస్తూ తాము న్యాయపోరాటం చేశామని బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. స్పీకర్ నిర్ణయాన్ని హైకోర్టు కొట్టివేయడం ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పరిణామమన్నారు.
పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ప్రజల తీర్పు కోరాలని కాంగ్రెస్‌ను ఆయన డిమాండ్ చేశారు. హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్లకుండా దాన్ని గౌరవించి వెంటనే రాజీనామా చేయాలని కోరారు. ప్రతివాదులు సుప్రీంకోర్టును ఆశ్రయించకుండా ఉండేందుకు బీజేపీ తరపున కేవియట్ దాఖలు చేయనున్నట్లు మహేశ్వర్‌రెడ్డి తెలిపారు.

# తెలంగాణ ఆర్టీసీలో మోగిన ఎన్నికల నగారా..

**తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 18 (సిరి న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర కార్మిక శాఖ అధికారికంగా సిద్ధమైంది. ఈ మేరకు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పూర్తి స్థాయి షెడ్యూల్‌ను శుక్రవారం విడుదల చేసింది. సంస్థలో కార్మిక సంఘాల ప్రాతినిధ్యాన్ని తేల్చేందుకు సీక్రెట్ బ్యాలెట్ పద్ధతిలో ఈ ఎన్నికల ప్రక్రియను నిర్వహించనున్నారు. షెడ్యూల్ ప్రకారం వచ్చే అక్టోబర్ 9వ తేదీన పోలింగ్ నిర్వహించనుండగా, అక్టోబర్ 17న ఎన్నికల ఫలితాలను ప్రకటించనున్నారు. ఈ ఎన్నికల నిర్వహణ బాధ్యతలను జాయింట్ కమిషనర్




ఆఫ్ లేబర్ డిపార్ట్‌మెంట్ (ట్విన్ సిటీస్) రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించి పర్యవేక్షించనున్నారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసిన నేపథ్యంలో ఇకపై ప్రత్యేకంగా గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం లేదని పలు ఉద్యోగ సంఘాలు వాదించినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఎన్నికల నిర్వహణ వైపే మొగ్గు చూపింది. ప్రభుత్వ నిర్ణయంతో ఆర్టీసీలో ఒక్కసారిగా రాజకీయం వేడెక్కింది. విలీన ప్రక్రియ తర్వాతి పరిణామాల నడుమ కార్మిక సంఘాల బలాబలాలు తేల్చే ఈ ఎన్నికలు ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

## చెరువు కబ్జా చేసి చేపల చెరువులుగా మార్చారు!

- **సభలో స్పష్టం చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**
- **'నీళ్ల సముద్రం' చెరువు కబ్జాపై విద్యుత్ శాఖ, రాజకీయ వర్గాల్లో కలకలం**

**తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 18 (సిరి న్యూస్):**
తెలంగాణ విద్యుత్ శాఖకు చెందిన ఇద్దరు డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్లు ఓ భారీ చెరువును కబ్జా చేసి చేపల చెరువులుగా మార్చారంటూ అసెంబ్లీ వేదికగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ చేసిన సంచలన ఆరోపణలు రాష్ట్ర విద్యుత్, రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి. శుక్రవారం అసెంబ్లీలో తుంగతుర్తి నియోజకవర్గ సమస్యలపై మాట్లాడిన సందర్భంగా ఆయన శాలిగౌరారం పరిధిలోని నీళ్ల సముద్రం చెరువు ఉదంతాన్ని సభ దృష్టికి తీసుకువచ్చారు. రైతుల చెరువుల్లో చుక్క నీరు లేక ఎండిపోతుంటే, కబ్జా చేసిన 20 ఎకరాల భూమిలో మాత్రం పుష్కలంగా నీరు నిండుగా ఉందని, ఇద్దరు కరెంట్ డీఈఈలు కలిసి అక్కడ చేపల వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే ఆరోపణలపై రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెంటనే స్పందించారు. నీళ్ల సముద్రం చెరువులో 20 ఎకరాలు కబ్జా చేసి చేపల చెరువు ఏర్పాటు చేశారంటూ గతంలోనూ ఎమ్మెల్యే ఫిర్యాదు చేశారని తెలిపారు. వెంటనే ఇరిగేషన్ అధికారుల ఆధ్వర్యంలో కబ్జా చేసిన ప్రాంతాన్ని ప్రభుత్వ స్వాధీనంలోకి తీసుకునేలా తగిన ఆదేశాలు జారీ చేస్తామని స్పష్టం చేశారు.

**ఎవరా అధికారులు?**
నల్గొండ జిల్లాలో చేపల చెరువుల వ్యాపారం చేస్తున్న ఆ ఇద్దరు డిఈఈలు ఎవరనే దానిపై ఇప్పుడు సర్వత్రా చర్చ నడుస్తోంది. గుంట భూమిని కబ్జా చేస్తేనే క్షణాల్లో తెలిసే నేటి రోజుల్లో,
ఏకంగా 20 ఎకరాల చెరువును విద్యుత్ శాఖ అధికారులే కబ్జా చేయడం వెనుక పెద్ద తతంగమే ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నిర్మాణం జరిగి రెండదేళ్లకు పైగా కావస్తున్నప్పటికీ, గతంలో ఈ విషయంపై ఎందుకు దృష్టి పెట్టలేదనే ప్రశ్నలు ఉద్భవిస్తున్నాయి. కబ్జా చేసిన ఆ ఇద్దరు ఇంజనీర్లతో పాటు వారికి అండగా నిలిచిన అసలు వ్యక్తులు ఎవరనే కోణంలో నల్గొండ రాజకీయ వర్గాల్లో తీవ్రమైన చర్చ జరుగుతోంది. ఏది ఏమైనా, తుంగతుర్తి ఎమ్మెల్యే లేవనెత్తిన ఈ నీళ్ల సముద్రం చెరువు కబ్జా ఉదంతం అధికారిక వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది.

## మిగిలిన ఇళ్లను కూడా కేటాయించండి

**హైదరాబాద్, సెప్టెంబర్ 18 :**
పీఎంఏవై జీ పథకంలో భాగంగా మొదటి విడతగా రాష్ట్రానికి రెండు లక్షల ఇండ్లను కేటాయించినందుకు కేంద్ర వ్యవసాయ, గృహ నిర్మాణ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు కృతజ్ఞతలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మిగిలిన 9.56 లక్షల ఇండ్లను కేటాయించాలని కోరారు. హైదరాబాద్ పర్యటనలో ఉన్న ఆయనను మాదాపూర్‌లో శుక్రవారం సీఎం కలిశారు. 1,56,915 అర్హులైన గ్రామీణ కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేయాలని గత జూలైలో కేంద్ర మంత్రికి ఢిల్లీలో ముఖ్యమంత్రి వినతి పత్రం అందించారు. ప్రస్తుతం రెండు లక్షల ఇళ్లే కేటాయించినందున మిగిలిన ఇండ్లను కూడా కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంపై కేంద్ర మంత్రికి వివరిస్తూ వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయంలో విద్యుత్ వినియోగం పెరిగిందని తెలిపారు. తాగునీరు, విద్యుత్ కొరత తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసిందని వివరించారు. వ్యవసాయ రంగంలో ఎల్ నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు కేంద్రం నుంచి అవసరమైన సహకారం అందించాలని కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యాన్ని అందిస్తున్నామని, సన్న వడ్లకు రూ.500 బోనస్ అందించి ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ఎల్‌నినో నేపథ్యంలో రాష్ట్రంలో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహిస్తున్నామని సీఎం వివరించారు. 250 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్రూట్స్, వెజిటబుల్ మార్కెట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పంట మార్పిడిపై రైతులను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని గుర్తించి సహకరించాలని కేంద్ర మంత్రిని కోరారు.

# ఫార్ములా ఈ రేసుపై తప్పుడు కేసులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 18:**
ఫార్ములా ఈ కార్ రేస్ నిర్వహణలో ఎలాంటి అవినీతి జరగలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను అంతర్జాతీయ స్థాయిలో పెంచాలనే ఉద్దేశంతోనే రేస్ నిర్వహించామని తెలిపారు. ఈ వ్యవహారంలో తనపై తప్పుడు కేసులు పెట్టారని ఆరోపించారు. ఫార్ములా ఈ రేస్ కేసు విచారణలో భాగంగా నాంపల్లి ఏసీబీ కోర్టుకు హాజరైన ఆయన మీడియాతో మాట్లాడారు.

**న్యాయవ్యవస్థపై నమ్మకం**
కేసులకు తాము భయపడబోమని, న్యాయవ్యవస్థపై తమకు అపారమైన నమ్మకం ఉందని కేటీఆర్ అన్నారు. పోలీసులు ఎంత వేధించినా ప్రజాస్వామ్య పద్ధతిలో న్యాయవ్యవస్థ తమకు అండగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఫార్ములా ఈ రేస్ కేసులో ఎప్పుడు విచారణకు పిలిచినా హాజరయ్యేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు.

**లక్ష కోట్ల ఆరోపణలపై సవాల్**
పక్క రాష్ట్రాలు తమ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచుకునేందుకు అంతర్జాతీయ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని కేటీఆర్ అన్నారు. తమిళనాడు సీఎం విజయ్ ఫార్ములా ఈ రేస్ కోసం లండన్ వెళ్లారని పేర్కొన్నారు. ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్న ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో మాత్రం తప్పుడు కేసులు పెడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా కేసీఆర్‌ను పెట్టుకుని పనిచేస్తోందని ఆరోపించారు. తమపై లక్ష కోట్లు సంపాదించారంటూ అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. తమ పేరుతో లక్ష కోట్ల ఆస్తులు ఉంటే రూ.1,000 కోట్లు తీసుకుని, మిగిలిన రూ.99 వేల కోట్లను రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల కోసం ఖర్చు చేయాలని రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. కాళేశ్వరం విషయంలో లక్ష కోట్లంటూ ప్రచారం చేసినట్టే ఇప్పుడు కూడా తమపై విషప్రచారం చేస్తున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## నిరంకుశ నిజాం ఆదర్శమా?

**న్యూఢిల్లీ, ప్రజాతంత్ర, సెప్టెంబర్ 18 :**
అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు, బీఆర్ఎస్‌కాంగ్రెస్ నేతలు పరస్పరం చేసుకుంటున్న ఆరోపణలు చూస్తుంటే ఆ రెండు పార్టీల అసలు నైజం ఏమిటో ప్రజలు స్పష్టంగా గమనించాల్సిన అవసరం ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు అన్నారు. ఢిల్లీలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో కేసీఆర్ పదేపదే నిజాంను మంచి పరిపాలకుడని, గొప్ప పనులు చేశాడని కీర్తిస్తే మొన్న అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి సైతం నిజాం చాలా గొప్ప మనిషంటూ పొగడ్తలతో ముంచెత్తడం ఈ రెండు పార్టీల వక్ర వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. నాడు నిజాం పాలనలో పల్లెల్లో కనీసం ఆడబిడ్డలు బతుకమ్మను కూడా ఆడుకోలేని పరిస్థితులు ఉండేవని గుర్తు చేశారు. జలియన్ వాలాబాగ్ తరహాలో పరకాల, జోడేఘాట్, గుండ్రాంపల్లి, వెయ్యి ఊడల మర్రి (నిర్మల్) వంటి అనేక ప్రాంతాల్లో ప్రజలను విచక్షణా రహితంగా కాల్చి చంపిన రక్త చరిత్ర నిజాం సర్కారుదని అన్నారు. అలాంటి క్రూరమైన నిజాంను నేడు ప్రజాస్వామ్య పాలనలో ఇద్దరు ముఖ్యమంత్రులు ఆదర్శంగా తీసుకుంటున్నారంటే అంతకంటే దారుణం మరొకటి ఉండదని మండిపడ్డారు.

# 22ఏ భూముల వివాదాల పరిష్కారానికి హైలెవల్ కమిటీ

**మొదటిపేజీ తరువాయి**
శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు ముగ్గురు సీనియర్ అధికారులతో కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నిషేధిత జాబితాలో చేరిన భూములకు సంబంధించిన వివాదాలను పరిశీలించి, బాధితులకు పరిష్కారం చూపే విధంగా కమిటీ విధివిధానాలను రూపొందించనుంది.

**ముగ్గురు అధికారులతో కమిటీ**
సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్ కమిటీకి చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. పాపిరెడ్డి, రాజీవ్ గాంధీ హనుమంతు సభ్యులుగా ఉంటారు. 22ఏ జాబితాలో పొరపాటుగా చేరిన ప్రైవేట్ భూములు, నిషేధిత భూములకు సంబంధించిన ఇతర వివాదాలను పరిశీలించి తగిన పరిష్కార మార్గాలను కమిటీ సూచించనుంది.

**భూముల వివరాలపై సీఎం ఆరోపణలు**
రాష్ట్రంలో అటవీ, అసైన్డ్, దేవాదాయ శాఖలకు చెందిన 1.02 కోట్ల ఎకరాలు 22ఏ నిషేధిత జాబితాలో ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల అసెంబ్లీలో పేర్కొన్నారు. వీటిని తొలగించే అధికారం మంత్రులకు కూడా లేదని స్పష్టం చేశారు. నిజాం కాలం నుంచి కొనసాగుతున్న భూ సమస్యలపై సమగ్రంగా చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ ద్వారా 2.50 కోట్ల ఎకరాల భూముల వివరాలు విదేశీ మాఫియా చేతుల్లోకి వెళ్లాయని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వ భూములను రిజిస్ట్రేషన్ చేయడం, అధికారుల పొరపాట్లతో ప్రైవేట్ భూములు 22ఏ జాబితాలో చేరడం వల్ల సమస్యలు ఏర్పడ్డాయని తెలిపారు.

**కల్వకుంట్ల కుటుంబ భూములపైనా వ్యాఖ్యలు**
22ఏ జాబితాలో 12 అంశాలను గుర్తించామని, సభ్యుల సూచనల ఆధారంగా పేదలకు న్యాయం చేస్తామని సీఎం తెలిపారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై బీఆర్ఎస్ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమకారులు నష్టపోతే కేసీఆర్ కుటుంబం మాత్రం వేల కోట్లు, వందల ఎకరాల ఆస్తులు సంపాదించిందని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కల్వకుంట్ల కుటుంబం, వారి బంధువుల పేరిట తొమ్మిది జిల్లాల్లో ఉన్న 439.30 ఎకరాల భూముల వివరాలను సర్వే నంబర్లతో సహా అసెంబ్లీలో వెల్లడించారు. ఎర్రవల్లి ఫాంహౌస్ భూముల్లో ప్రభుత్వ భూములతో పాటు రైతుల నుంచి తీసుకున్న భూములు ఉన్నాయనే ఆరోపణలపై 30 రోజుల్లో విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని సిద్దిపేట కలెక్టర్‌ను ఆదేశించినట్లు తెలిపారు.
దీనిపై కేటీఆర్, హరీశ్‌రావు స్పందిస్తూ రేవంత్‌రెడ్డి కుటుంబం పేరిట కూడా వందల ఎకరాల భూములు ఉన్నాయని ఆరోపించారు. వాటికి సంబంధించిన వివరాలను త్వరలోనే ప్రజల ముందుంచుతామని వారు ప్రకటించారు.

# సభను అగౌరవపరిచిన బీఆర్ఎస్

- శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు
- సమావేశాలకు రాకూడదనే ఉద్దేశంతోనే నిబంధనల ఉల్లంఘన
- స్పీకర్ ను దూషించడం అప్రజాస్వామికం
- మాక్ అసెంబ్లీ దుర్మార్గమైన చర్య
- భూకబ్జాలపై హైపవర్ కమిటీ... నెల రోజుల్లో నివేదిక
- నిరవధికంగా వాయిదా పడిన అసెంబ్లీ

హైదరాబాద్, సెప్టెంబర్ 18:

శాసనసభ సమావేశాలకు హాజరయ్యే ఉద్దేశం లేకనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉద్దేశపూర్వకంగా సభా నియమాలను ఉల్లంఘించారని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు. సభ సజావుగా సాగకూడదన్న కుట్రతోనే వారు ఆటంకాలు సృష్టించారని విమర్శించారు. ఎనిమిది రోజుల పాటు జరిగిన అసెంబ్లీ సమావేశాలు శుక్రవారంనిరవధికంగా వాయిదా పడిన అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. టీ షర్టులపై స్లోగన్స్ రాసుకుని రావడం నిబంధనలకు విరుద్ధమని తెలిసీ కేవలం ప్రచారం కోసం బీఆర్ఎస్ నేతలు సభా సంప్రదాయాలను తుంగలో తొక్కారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో వారి ప్రభుత్వ హయాంలోనే ప్లకార్డులు, స్లోగన్స్‌తో సభలోకి రాకూడదని అప్పటి స్పీకర్ రూలింగ్ ఇచ్చారని, కొత్త రూల్స్ తెచ్చారని గుర్తుచేశారు. ఆ విషయం తెలిసి కూడా సభా మర్యాదను మంటగలిపారని దుయ్యబట్టారు. శాసనసభ జరుగుతుండగానే బయట మాక్ అసెంబ్లీ నిర్వహించడం సభ గౌరవాన్ని అవహేళన చేయడమేనని, ఇది అత్యంత దుర్మార్గమైన చర్య అని మంత్రి అన్నారు. నెల రోజులు సభ నిర్వహించాలని కేటీఆర్ కోరడం ఉత్త మాటలే అని తేలిపోయిందన్నారు. ఎంతో అనుభవం ఉన్న నాయకులు స్పీకర్ పోడియం వద్దకు దూసుకెళ్లి ఆందోళన చేయడం కరెక్ట్ కాదన్నారు. స్పీకర్‌ను దూషించడం అప్రజాస్వామికమని, ఈ ఘటన యావత్ తెలంగాణ సమాజం చూసిందని, ఇది స్పీకర్‌ను తీవ్ర మనస్తాపానికి గురిచేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**భూకబ్జాలపై హైపవర్ కమిటీ**

భూముల ఆక్రమణల వ్యవహారంపై విచారణ జరిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైపవర్ అధికారులతో కూడిన ఓ కమిటీని వేశారని శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ కమిటీ నెల రోజుల వ్యవధిలో 12 కీలక అంశాలపై దర్యాప్తు జరిపి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తుందని, ఆ నివేదిక ఆధారంగా కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

**విజయవంతంగా ముగిసిన సమావేశాలు**

ఈ నెల 7న ప్రారంభమైన శాసనసభ సమావేశాలు 18వ తేదీ వరకు విజయవంతంగా జరిగాయని, ప్రజా సంక్షేమ పథకాలకు సంబంధించిన అనేక అంశాలపై సుదీర్ఘ చర్చ జరిగిందని మంత్రి తెలిపారు. సభలో ప్రతి ఒక్కరికీ మాట్లాడే అవకాశం కల్పించామన్నారు. మొత్తం పని దినాలు: 8 రోజులు, సభ జరిగిన సమయం: 51 గంటల 52 నిమిషాలు మౌఖిక సమాధానాలు (మంత్రుల ద్వారా): 50. సమాధానం ఇచ్చిన స్టార్డ్ ప్రశ్నలు: 9 సమాధానం ఇచ్చిన అన్‌స్టార్డ్ ప్రశ్నలు: 1 సభ్యులు అడిగిన సప్లిమెంటరీ ప్రశ్నలు: 86 సభ్యుల ప్రసంగాలు: 105, మంత్రులు చేసిన ప్రకటనలు: 2, ఆమోదం పొందిన ప్రభుత్వ తీర్మానాలు: 3, సభలో ఆమోదం పొందిన బిల్లులు: 4, స్వల్పకాలిక చర్చలు: 4 సమాధానాలు అందని ప్రశ్నలు: స్టార్డ్ - 62, అన్‌స్టార్డ్ - 22 అని మంత్రి తెలిపారు

# మిల్లర్ల సమస్యలకు సానుకూల పరిష్కారం

- మంత్రివర్గ ఉప సంఘంతో రైస్ మిల్లర్ల ప్రతినిధుల భేటీ
- రైతుల ప్రయోజనాలు-ప్రజాధన పరిరక్షణతో మిల్లింగ్ రంగానికి భరోసా
- మిల్లర్లను ప్రత్యర్థులుగా కాదు.. భాగస్వాములుగా చూస్తాం
- పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 18 :

రైస్ మిల్లర్లు సమ్మెకు దిగిన నేపథ్యంలో నెలకొన్న పరిస్థితికి సామరస్యపూర్వక పరిష్కారం కనుగొనే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. అసెంబ్లీ ప్రాంగణంలో మంత్రివర్గ ఉప సంఘం, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధుల మధ్య శుక్రవారం జరిగిన సమావేశం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. పరస్పర విశ్వాసం, సహృద్భావ వాతావరణంలో జరిగిన ఈ చర్చల్లో మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం సావధానంగా విని నిబంధనల పరిధిలో సానుకూల పరిష్కారం చూపేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. నీటిపారుదల, పౌర సరఫరాల శాUల మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పరిశ్రమలుఐటీ శాU మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, డైరెక్టర్ శ్యామ్ ప్రసాద్, అదనపు డైరెక్టర్ రోహిత్ పాల్గొన్నారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తరపున తూడి దేవేందర్ రెడ్డి, గంప నాగేందర్, మోహన్ రెడ్డి, గణపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పెనాల్టీలు, టెండర్ ధాన్యం ధరలు, స్టాక్ వ్యత్యాసాలు, సరఫరా గడువు పొడిగింపు, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇతర ఇబ్బందులను మిల్లర్ల ప్రతినిధులు మంత్రివర్గ ఉపసంఘం దృష్టికి తీసుకొచ్చారు. వారి అభ్యంతరాలు, ఆందోళనలను మంత్రులు ఓపికగా విని అంశాలవారీగా అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మిల్లర్లను ప్రభుత్వం ప్రత్యర్థులుగా కాక ధాన్యం కొనుగోలుమిల్లింగ్ వ్యవస్థలో కీలక భాగస్వాములుగా చూస్తోందని స్పష్టం చేశారు. ఈ అంశానికి రాజకీయాలతో సంబంధం లేదని, రైతులు, ప్రభుత్వం, మిల్లర్లు ఒకే వ్యవస్థలో భాగస్వాములనే భావనతో సమస్యను పరిష్కరించాలని సూచించారు. మిల్లర్ల వినతులను సానుకూల దృక్పథంతో పరిశీలిస్తాం.. ప్రభుత్వ పరిధిలో ఏమి చేయగలమో అన్ని కోణాల్లో ఆలోచిస్తాం.. మిల్లర్లపై అనవసరమైన భారం మోపాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి లేదు.. అదే సమయంలో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చేసిన వాస్తవ వ్యయాన్ని, ప్రజాధనాన్ని విస్మరించలేం అని మంత్రి పేర్కొన్నారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు పౌర సరఫరాల సంస్థ బ్యాంకుల నుంచి అప్పులు తీసుకుంటోందని, ఆ నిధులతో రైతులకు కనీస మద్దతు ధర చెల్లించి ధాన్యాన్ని మిల్లర్లకు అప్పగిస్తున్నామని వివరించారు. రైతులకు చెల్లించిన కనీస మద్దతు ధరతో పాటు బ్యాంకులకు చెల్లిస్తున్న వడ్డీని కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. టెండర్ ధాన్యం ధర రెండు నెలల క్రితం నిర్ణయించినది కావచ్చు.. కానీ ఆ తర్వాత కూడా పౌర సరఫరాల సంస్థ బ్యాంకులకు నిరంతరంగా వడ్డీ చెల్లిస్తూనే ఉంది.. రైతులకు చెల్లించిన మద్దతు ధర, దానిపై ప్రభుత్వం భరించిన వడ్డీ కంటే తక్కువ ధరను నిర్ణయించడం సాధ్యం కాదు.. ప్రభుత్వం ఖర్చు చేసిన వాస్తవ మొత్తాన్ని తిరిగి రాబట్టుకోవడమే తమ ఉద్దేశం.. అంతకు మించి మిల్లర్లపై భారం వేయాలన్న ఆలోచన లేదు అని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. ప్రస్తుతం మిల్లర్లు ప్రస్తావిస్తున్న పెనాల్టీలను గత ప్రభుత్వం విధించిందని మంత్రి గుర్తు చేశారు. అయితే అవి గత ప్రభుత్వ నిర్ణయాలంటూ సమస్యను పక్కన పెట్టబోమని, మిల్లర్ల ప్రస్తుత ఇబ్బందులను సానుకూల దృక్పథంతో పరిశీలిస్తామని భరోసా ఇచ్చారు. ఏడాది, రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న సరఫరాల కారణంగా పౌర సరఫరాల సంస్థపై వడ్డీ భారం పెరిగిన విషయాన్ని కూడా మిల్లర్లు అర్థం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వానికి, మిల్లర్లకు మధ్య ఎవరికీ వ్యక్తిగత ప్రయోజనాలు లేవని, రైతుల సంక్షేమం, ప్రజాధన పరిరక్షణ, మిల్లింగ్ రంగం స్థిరత్వం అనే మూడు లక్ష్యాల మధ్య సమతుల



పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. సమస్య పరిష్కారంపై ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో ముందుకొస్తున్నందున మిల్లర్లు సమ్మెను విరమించి నాలుగైదు రోజుల సమయం ఇవ్వాలని మంత్రి కోరారు. ఈ వ్యవధిలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ ఆధ్వర్యంలో అధికారులు మిల్లర్ల వినతులను, ప్రభుత్వ వాస్తవ వ్యయాన్ని, నిబంధనల పరిధిలో అందుబాటులో ఉన్న పరిష్కార మార్గాలను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. అధికారుల స్థాయిలో ప్రాథమిక కసరత్తు పూర్తయిన తరువాత మిల్లర్ల ప్రతినిధులతో మరోసారి సమావేశమై తుది నిర్ణయానికి రావాలని సమావేశంలో నిర్ణయించారు. సమస్యను సాగదీయకుండా, ఏకపక్ష నిర్ణయాలకు తావివ్వకుండా, పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని సాధించాలన్న సంకల్పాన్ని ప్రభుత్వం వ్యక్తం చేసింది.

# ఎల్‌నినో అధిగమించేందుకు ముందస్తు కార్యాచరణ

హైదరాబాద్, ప్రజాతంత్ర,సెప్టెంబర్ 18 :

పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర వర్షపాతం లోటు, జలాశయాల్లో నీటి ప్రవాహం తగ్గడం, విద్యుత్ డిమాండ్ పెరగడం వంటి సవాళ్లు ఎదురయ్యాయని, అయితే ప్రభుత్వం ఏప్రిల్ నుంచే ముందస్తు చర్యలు చేపట్టి పరిస్థితులను విజయవంతంగా నియంత్రిస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో స్పష్టం చేశారు. సమస్య తలెత్తిన తర్వాత స్పందించడం కాకుండా, నష్టం జరగక ముందే అప్రమత్తమై వివిధ శాఖల సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నామని వివరించారు. ఈ ఏడాది జూన్, జూలై నెలల్లోనే కాక, ఆగస్టులో ఏకంగా 38 శాతం వర్షపాతం లోటు నమోదైందని డిప్యూటీ సీఎం తెలిపారు. వర్షాభావ పరిస్థితుల వల్ల వానాకాలం సాగు విస్తీర్ణం గత ఏడాది 139.29 లక్షల ఎకరాల నుంచి ఈ ఏడాది 123.74 లక్షల ఎకరాలకు తగ్గింది. వరి సాగు సుమారు 18 శాతం తగ్గింది. తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలు, పంటల వైవిధ్యీకరణపై 1,600 గ్రామాల్లో 2 లక్షలకు పైగా రైతులకు అవగాహన కల్పించాం. 32 జిల్లాలకు ప్రత్యేక ఎల్‌నినో వ్యవసాయ కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాం. నిపుణుల సలహాలతో 27 మంది సభ్యుల కమిటీని ఏర్పాటు చేసి క్షేత్రస్థాయి అధికారులను, రైతులను నిరంతరం అప్రమత్తం చేస్తున్నాం.

**రాబోయే 12 నెలలకు తాగునీటి భద్రతే లక్ష్యంగా..**

రాష్ట్రవ్యాప్తంగా ప్రాజెక్టుల మొత్తం సామర్థ్యం 808 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 465 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉందన్నారు. రాబోయే 11-12 నెలల తాగునీటి అవసరాలకు నీటిని కేటాయించిన తర్వాతే ఇతర అవసరాలకు వినియోగిస్తాం. కల్వకుర్తి, నెట్టెంపాడు, దేవాదుల, కోయిల్ సాగర్, భీమా తదితర ఎత్తిపోతల పథకాల ద్వారా చెరువులు, రిజర్వాయర్లను నింపుతున్నాం. సింగూరు, మంజీరా జలాశయాల్లో నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, హైదరాబాద్ సహా చుట్టుపక్కల ప్రాంతాలకు మిషన్ భగీరథ, కృష్ణా, గోదావరి వనరుల నుంచి ప్రత్యామ్నాయంగా నీటి సరఫరాకు ఏర్పాట్లు చేశాం.

**'తెలంగాణ జలసిరి'**

పడే ప్రతి వర్షపు చుక్కను నిల్వ చేసేందుకు 24 లక్షల ఇంకుడు గుంతలు, 50 వేల వ్యవసాయ కుంటలు, 12 వేల పర్కొలేషన్ ట్యాంకులు, 12 వేల బోరు బావుల రీచార్జ్ నిర్మాణాలను చేపట్టాలని నిర్ణయించాం.

**చరిత్రలో రికార్డు విద్యుత్ డిమాండ్**

వర్షాలు తగ్గుముఖం పట్టడంతో వ్యవసాయ బోరు బావుల వాడకం పెరగడం, ఎత్తిపోతల పథకాల లోడ్ భారీగా పెరగడం వల్ల విద్యుత్ డిమాండ్ తీవ్రస్థాయికి చేరిందని తెలిపారు. సెప్టెంబర్ 9న ఉదయం 10.41 గంటలకు రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా 19,543 మెగావాట్ల గరిష్ఠ విద్యుత్ డిమాండ్ నమోదైంది. గత ఏడాదితో పోలిస్తే దాదాపు 4,000 మెగావాట్ల అదనపు భారం పడింది. జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గిపోయినప్పటికీ, థర్మల్ కేంద్రాల ఉత్పత్తి పెంచడం, సింగరేణి బొగ్గు కేటాయింపులను సమర్థంగా వాడుకోవడం, మార్కెట్ కొనుగోళ్ల ద్వారా విద్యుత్‌ను సమీకరించి రైతులకు, గృహాలకు, పరిశ్రమలకు ఎలాంటి అంతరాయం లేని సరఫరాను అందించాం.

**గ్రామీణ ఉపాధి – ప్రజారోగ్యంపై నిఘా**

వర్షాభావ సమయంలో గ్రామీణ జీవనోపాధులను కాపాడేందుకు 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 7.3 కోట్ల పని దినాలను సృష్టించి, ₹2,100.53 కోట్ల వేతనాలను నేరుగా కూలీల ఖాతాల్లో జమ చేశాం. ఎల్‌నినో వల్ల పెరిగే ఉష్ణోగ్రతల దృష్ట్యా వేడిగాలుల హెచ్చరికలు జారీ చేయడం, తాగునీటి ఏర్పాట్లు, కూలింగ్ కేంద్రాలు, అంగన్‌వాడీల ద్వారా పోషకాహార పంపిణీకి చర్యలు తీసుకున్నాం. ఈ ఏడాది 6.18 కోట్ల మొక్కల లక్ష్యానికి గాను ఇప్పటికే 5.91 కోట్ల మొక్కల నాటే ప్రక్రియను, పంపిణీని పూర్తి చేశాం. ప్రకృతి విపత్తులను ఆపడం సాధ్యం కాకపోయినా, ప్రభుత్వ ముందస్తు చర్యలు, వివిధ శాఖల సమన్వయంతో ప్రజలను, రైతాంగాన్ని ఆదుకోవడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.



**లోటు వర్షపాతం.. అడుగంటిన జలాశయాలు**

2026 నైరుతి రుతుపవనాల కాలంలో ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావం ఏర్పడింది. జూన్ 1 నుండి సెప్టెంబర్ 16 వరకు సాధారణ వర్షపాతం 664.5 మి.మీ. నమోదు కావాల్సి ఉండగా, కేవలం 536.5 మి.మీ. మాత్రమే నమోదై 20 శాతం లోటు ఏర్పడింది. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 19 జిల్లాలు తీవ్ర వర్షాభావ కేటగిరీలో ఉన్నాయి. వర్షభావం వల్ల పంటల సాగు విస్తీర్ణం తీవ్రంగా పడిపోయింది. సాధారణ సాగు విస్తీర్ణం 139.29 లక్షల ఎకరాలు కాగా, కేవలం 88 శాతం విస్తీర్ణంలోనే సాగైంది. ముఖ్యంగా వరి సాగు విస్తీర్ణం 18 శాతం తగ్గింది. సరిపడా నీరు లేక విత్తనాలు మొలకెత్తకపోవడంతో రైతులు పలుమార్లు విత్తనాలు వేయాల్సి వచ్చి పెట్టుబడి భారం రెట్టింపైంది. మరోవైపు రాష్ట్రంలోని ప్రధాన జలాశయాల మొత్తం సామర్థ్యం 585 టీఎంసీలు కాగా, ప్రస్తుతం కేవలం 241 టీఎంసీల లైవ్ స్టోరేజ్ మాత్రమే అందుబాటులో ఉంది. గత ఏడాది ఇదే సమయానికి 497 టీఎంసీల నీటి నిల్వలు ఉండడం గమనార్హం. ఉన్న నీటిని తాగునీటి అవసరాలకే రిజర్వు చేయాల్సి రావడంతో రాబోయే యాసంగి పంటలకు సాగునీటి కొరతతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తే అవకాశముందని సభ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.

**కేంద్రానికి శాసనసభ కోరిన ప్రధాన డిమాండ్లు:**

క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేయడానికి కేంద్ర బృందాన్ని వెంటనే పంపించాలి. జాతీయ విపత్తు ప్రతిస్పందన నిధి (నుంచి నిధులు మంజూరు చేయడంతోపాటు SDRFలో కేంద్ర వాటాను వెంటనే విడుదల చేయాలి. తాగు, సాగునీటి అవసరాలు, చెరువులు, జలవనరుల పునరుజ్జీవనం మరియు నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయడానికి ₹20 వేల కోట్ల ప్రత్యేక నిధులు కేటాయించాలి. వీబీజీ రాంజీ పథకం కింద ఇచ్చే 125 రోజుల ఉపాధికి అదనంగా మరో 50 రోజులు పెంచి, మొత్తం వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వమే భరించాలి.

**రాష్ట్రానికి ₹20,000 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి**

-కేంద్రానికి తెలంగాణ అసెంబ్లీ విజ్ఞప్తి

రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితుల వల్ల తలెత్తిన తీవ్ర వర్షాభావం, పంటల నష్టం, తాగు మరియు సాగు నీటి ఎద్దడి నుంచి రైతులను, గ్రామీణ ప్రజలను ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, కరువు నివారణ చర్యల కోసం ₹20,000 కోట్ల ప్రత్యేక సహాయ ప్యాకేజీని మంజూరు చేయాలని కోరుతూ సభ తీర్మానాన్ని ఆమోదించింది.

# దానం అనర్హత తీర్పుతో కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి బట్టబయలు

- హైకోర్టు తీర్పు స్పీకర్ వ్యవహారశైలిపై ప్రశ్నలు లేవనెత్తింది
- ప్రజల తీర్పును కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవించలేదని హరీశ్‌రావు విమర్శ
- పార్టీ ఫిరాయింపులపై రాహుల్ గాంధీ హామీలను గుర్తుచేసిన మాజీ మంత్రి
- ఫిరాయింపు ఎమ్మెల్యేలతో వెంటనే రాజీనామా చేయించాలని డిమాండ్
- కొత్తగా ప్రజా తీర్పు కోరేలా సీఎం రేవంత్‌రెడ్డిని ఆదేశించాలని సూచన



హైదరాబాద్, సెప్టెంబర్ 18:

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత కేసులో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వ ద్వంద్వ వైఖరిని స్పష్టం చేసిందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షణ విషయంలో అనుసరిస్తున్న తీరుపై ఎక్స్ వేదికగా ప్రశ్నలు సంధించారు.

**ప్రజా తీర్పును విస్మరించారని ఆరోపణ**

దానం నాగేందర్ బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలిచి అనంతరం కాంగ్రెస్‌లో చేరారని హరీశ్‌రావు గుర్తుచేశారు. కాంగ్రెస్ తరపున లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన సమయంలోనూ ఎమ్మెల్యే పదవిలో కొనసాగారని పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పు పవిత్రతను కాపాడాల్సిన బాధ్యతను విస్మరించి, స్పీకర్ నిర్ణయం ద్వారా ఆయనకు రక్షణ కల్పించే ప్రయత్నం జరిగిందని ఆరోపించారు. ఈ వ్యవహారంలో హైకోర్టు జోక్యం చేసుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తీరని మచ్చగా మిగిలిందన్నారు.

**రాహుల్ హామీపై నిలదీత**

2024 ఎన్నికల మేనిఫెస్టోలో పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ప్రజాప్రతినిధులపై స్వయంచాలకంగా అనర్హత వేటు పడేలా పదో షెడ్యూల్‌ను సవరించాలని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని హరీశ్‌రావు గుర్తుచేశారు. రాజ్యాంగ పరిరక్షణ గురించి దేశవ్యాప్తంగా మాట్లాడుతున్న రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఫిరాయింపులు జరిగినప్పుడు అదే నిబద్ధత ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. రాజకీయ అవసరాలకు అనుగుణంగా రాజ్యాంగంపై వైఖరి మారుతోందా అని నిలదీశారు.

**ఇతర ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

హైకోర్టు తీర్పు నేపథ్యంలో పార్టీ మారిన ఇతర ఎమ్మెల్యేలపై పెండింగ్‌లో ఉన్న అనర్హత పిటిషన్లను స్పీకర్ చట్ట ప్రకారం పరిష్కరించాలని హరీశ్‌రావు కోరారు. కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలతో వెంటనే రాజీనామా చేయించి, తిరిగి ప్రజల తీర్పు కోరేలా సీఎం రేవంత్‌రెడ్డిని రాహుల్ గాంధీ ఆదేశించాలని డిమాండ్ చేశారు.

# ఎల్‌నినో ప్రభావాన్ని ముందుగానే గుర్తించాం

- సాగు, తాగునీరు, పశుసంపద, విద్యుత్ రంగాలపై ప్రత్యేక దృష్టి
- 17 జిల్లాల్లో 20 నుంచి 46 శాతం వరకు తక్కువ వర్షపాతం
- ఎల్‌నినోపై చర్చలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి



హైదరాబాద్, ప్రజాతంత్ర, సెప్టెంబర్ 18 :

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షపాతం లోటు ఏర్పడే అవకాశం ఉందని ముందుగానే గుర్తించిన ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అన్ని రంగాలపై ముందస్తు ప్రణాళికతో పనిచేస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శాసనసభలో ఎల్‌నినోపై శుక్రవారం జరిగిన స్వల్పకాలిక చర్చలో ఆయన మాట్లాడారు. ఎల్‌నినో గతంలో 1951, 1965, 1972, 1982, 1987, 2002, 2015 సంవత్సరాల్లో వచ్చినప్పటికీ ఈసారి మాత్రం చాలా క్లిష్టమైన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. దీని ప్రభావం వల్ల కొన్ని జిల్లాల్లో సాధారణ వర్షపాతం కంటే గణనీయమైన లోటు నమోదవుతోందని తెలిపారు ఈ నెల 10 వరకు నమోదైన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరిలో 21 శాతం, హైదరాబాద్‌లో 22 శాతం, మెదక్‌లో 23 శాతం, వికారాబాద్‌లో 26 శాతం, మేడ్చల్‌మల్కాజిగిరిలో 28 శాతం, జనగామలో 30 శాతం, ఆదిలాబాద్‌లో 31 శాతం, మహబూబ్‌నగర్‌లో 32 శాతం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండలో 33 శాతం, సూర్యాపేటలో 34 శాతం, వరంగల్, ఖమ్మంలో 37 శాతం, నారాయణపేటలో 38 శాతం, నాగర్‌కర్నూల్‌లో 39 శాతం, వనపర్తిలో 41 శాతం, హనుమకొండలో 42 శాతం, జోగులాంబ గద్వాలలో 46 శాతం వరకు సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైందని కొన్ని మండలాల్లో ఒకేసారి క్లౌడ్ బరస్ట్ జరిగిందని వివరించారు. ఒక నెలలో పడాల్సిన వర్షం ఒక గంటలో కురిస్తే రికార్డుల్లో వర్షపాతం నమోదైనా వాస్తవానికి ఆ నీరు ప్రజలకు ఉపయోగపడదని వివరించారు.

**ముఖ్యమంత్రి స్థాయిలో ముందస్తు సమీక్షలు**

ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికే ఉన్నత స్థాయి సమీక్షలు నిర్వహించారని, తక్కువ వర్షపాతం పరిస్థితుల్లో రైతులు ఏ పంటలు సాగు చేయాలి, అందుబాటులో ఉన్న నీటిని ఎలా వినియోగించుకోవాలి అనే అంశాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులతో మండలాలు, ప్రధాన గ్రామాల వారీగా సమీక్షలు నిర్వహించారని చెప్పారు. జూలై 17న జరిగిన కేబినెట్ సమావేశంలో ఎల్‌నినో ప్రభావం, దాని వల్ల రాబోయే పరిణామాలపై సుదీర్ఘంగా చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నామని మంత్రి తెలిపారు. కేబినెట్ నిర్ణయాలకు అనుగుణంగా ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు ఆయా జిల్లాల్లో ఉన్నత స్థాయి సమీక్షలు నిర్వహించి, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నష్ట నివారణ చర్యలు చేపట్టారని చెప్పారు.

**33 లక్షల పంప్‌సెట్లకు నిరంతర విద్యుత్**

వర్షాభావ పరిస్థితుల్లో పంటలను కాపాడుకునేందుకు రైతులు బోర్లపై ఆధారపడుతున్నారని, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 33 లక్షల పంప్‌సెట్లు పనిచేస్తున్నాయని మంత్రి తెలిపారు. దీంతో విద్యుత్ వినియోగం అనూహ్యంగా పెరిగిందన్నారు. సెప్టెంబర్ 9న రాష్ట్ర విద్యుత్ డిమాండ్ సుమారు 19,575 మెగావాట్లకు చేరిందని, ఇలాంటి పరిస్థితుల్లోనూ రైతులకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడటానికి ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

**పశుసంపదపైనా ప్రత్యేక దృష్టి**

ఎల్‌నినో ప్రభావం కేవలం వ్యవసాయం, తాగునీటికే పరిమితం కాదని, పశుసంపదపైనా ప్రభావం చూపే అవకాశం ఉందని మంత్రి అన్నారు. పశువులకు మేత, నీటి లభ్యత విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చేయాలని కేబినెట్‌లోనే పశుసంవర్ధక, వ్యవసాయ శాఖలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.

**కేంద్రం నుంచి సహకారం అవసరం**

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరించాలని మంత్రి కోరారు. ఇప్పటికే రాష్ట్ర కేబినెట్ కేంద్ర సహకారం కోరుతూ తీర్మానం చేసిందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లారని తెలిపారు. ప్రజలను ఎల్‌నినో ప్రభావం నుంచి కాపాడేందుకు ప్రభుత్వం తన వంతు బాధ్యతగా ముందస్తు చర్యలు తీసుకుంటోందని, కేంద్రం కూడా అన్ని రంగాల్లో రాష్ట్రానికి పూర్తి సహకారం అందించాలని మంత్రి పొంగులేటి కోరారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల ప్రయోజనాల కోసం అందరూ కలిసి పనిచేయాల్సిన సమయం ఇదేనని పేర్కొన్నారు.

# వేతనాల కోసం పట్టుబట్టిన జిన్నారం పాలకవర్గం



- మున్సిపల్ కార్యదర్శి కి మెమోరండం సమర్పణ

**జిన్నారం సెప్టెంబర్ 18 సిరి న్యూస్**

జిన్నారం మున్సిపాలిటీలో పనిచేస్తున్న సిబ్బందికి, కార్మికులకు పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరడం జరిగింది. ఉన్నతాధికారులకు వినతి మున్సిపల్ చైర్మన్ నక్కిర్తి జనార్దన్ నేతృత్వంలోని పాలకవర్గం బృందం, రాష్ట్ర మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి నీ స్వయంగా కలిసి మెమోరండం అందజేశారు. తక్షణ స్పందనకై విజ్ఞప్తి వేతనాల జాప్యం వల్ల కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి నిధులు త్వరి తగతిన మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అధికారుల హామీ సమస్య తీవ్రతను పరిశీలించి మున్సిపల్ శాఖ కార్యదర్శి వేతనాల చెల్లింపు ప్రక్రియను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మహేష్, నాగరాజు శంకరప్ప పాల్గొన్నారు.

# డ్రై గంజాయి చాకెట్లు స్వాధీనం



- తనిఖీల్లో 218 గ్రాముల డ్రై గంజాయి చాక్లెట్లు
- గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు
- నర్సాపూర్ ఎక్సైజ్ పోలీసులు

**నర్సాపూర్ సెప్టెంబర్ 18 (సిరి న్యూస్)**

ఎక్సైజ్ పోలీసులకు అందిన సమాచారం మేరకు మెదక్ ఎక్సైజ్ అధికారి ఎల్.నరసింహారెడ్డి ఆదేశాల మేరకు నర్సాపూర్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గులాం ముస్తఫా పర్యవేక్షణలో సిబ్బందితో కలిసి శుక్రవారం మనోహరాబాద్ టోల్ ప్లాజా వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా అక్రమంగా డ్రై గంజాయి చాక్లెట్లను,విక్రయించేందుకు రవాణా చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.
అతని వద్ద నుంచి మొత్తం 218 గ్రాముల డ్రై గంజాయి చాక్లెట్లను ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ఆ వ్యక్తి మురేరి, గధ్వా గ్రామం పిప్రైచ్ మండలము ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రాహుల్ తండ్రి కమలేష్‌గా గుర్తించారు ఈ ఘటనపై నర్సాపూర్ ఎక్సైజ్ అధికారులు కేసు నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ తనిఖీలో
ఎక్సైజ్ అధికారి జ్ఞానేశ్వర్ (శిక్షణ), నర్సాపూర్ ఎస్ ఐ శరత్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ రవి, హెడ్ కానిస్టేబుల్ .రాజశేఖర్, కానిస్టేబుల్,సందీప్,ఎక్సైజ్ కానిస్టేబుల్ ఫక్రుద్దీన్,మహేష్ పాల్గొన్నారు.

# విజ్ఞాన సదస్సుకు హాజరైన జిల్లా జడ్జ్ సౌజన్య



- విద్యార్థుల భవిష్యత్తుకు చట్ట పరిజ్ఞానం దిక్సూచి
- చట్టాల పట్ల అవగాహనతోనే క్రమశిక్షణ
- విద్యార్థులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా జడ్జి

**అమీన్పూర్ సెప్టెంబర్ 18 సిరి న్యూస్**

సమాజంలో నేటి యువతకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు చట్టాల పై సంపూర్ణ అవగాహన పెంచే లక్ష్యంతో శుక్రవారం హైకోర్టు అడ్వకేట్ మణిక్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి జడ్జి బి.సౌజన్య హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మరియు యువతకు రాజ్యాంగ హక్కులు ప్రాథమిక చట్టాలపై సంపూర్ణ అవగాహన కల్పించే దిశగా ఈ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేశారని తెలిపారు. రాజ్యాంగ హక్కులు చట్టాలపై అవగాహన ఉండాలి, చట్టాల పట్ల అవగాహనతోనే సురక్షిత భవిష్యత్తు అని తెలిపారు రాజ్యాంగం ప్రసాదించిన హక్కులతో పాటు పౌరులుగా పాటించాల్సిన బాధ్యతలను వివరిస్తూ ,యువత చట్టపరిధిలోని సన్మార్గంలో పయనించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జీతాల కోసం జిన్నారం కార్మికుల సమరం

- నాలుగో రోజుకు చేరిన మున్సిపల్ కార్మికుల దీక్షలు
- జీతాలు వెంటనే చెల్లించాలని సిఐటియు రవీందర్ చారి డిమాండ్

**జిన్నారం సెప్టెంబర్ 18 సిరి న్యూస్**



జిన్నారం మున్సిపాలిటీలో బకాయి పడ్డ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కార్మికులు చేపట్టిన నిరసన దీక్షలు నాలుగో రోజుకు చేరుకున్నాయి, సిఐటియు మద్దతు, సిఐటియు నాయకులు రవీందర్ చారి ప్రత్యక్ష ఆధ్వర్యంలో కార్మికులు ఈ పోరుబాట చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమ దోపిడీకి స్వస్తి పలికి కార్మికులకు రావలసిన వేతన బకాయిలను వడ్డీతో సహా తక్షణమే వారి ఖాతాల్లో జమ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నెలల తరబడిగా కార్మికులకు జీతాలు అందకపోవడంతో నానా అవస్థలు పడుతున్నారని ఆయన తెలిపారు.
కార్మికుల ఆవేదన, నెలల తరబడి వేతనాలు అందకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఇళ్ళ నిర్వాహనకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కార్మికులు వాపోయారు. మున్సిపల్ అధికారులు పాలకవర్గం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని కార్మికులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జన్నారం, మున్సిపల్ కమిటీ అధ్యక్షులు నర్సింలు, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం ,కృష్ణ ,నవీన్, భాస్కర్, శేఖర్, సాలమ్మ, సంతోష, నరసమ్మ ,నర్సింలు, బిక్షపతి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను పరామర్శించిన వేణుమాధవ్

**సదాశివపేట.సెప్టెంబర్ 18. (సిరిన్యూస్)**

జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని అందోల్ నియోజకవర్గం మునిపల్లి మండలం పెద్దలోడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విషపూరిత ఆహారం తిని అస్వస్థతకు గురైన సుమారు 30 మంది విద్యార్థులను తెలంగాణ రక్షణ సేన జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ నెమలికొండ వేణుమాధవ్ పరామర్శించారు. అస్వస్థతకు గురైన విద్యార్థులు చికిత్స పొందుతున్న సదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లిన వేణుమాధవ్, విద్యార్థులను, వారి తల్లిదండ్రులు, బంధువులను పలకరించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పండ్లు, ఆహారం అందించారు. అనంతరం డ్యూటీ డాక్టర్ శిరీషతో మాట్లాడి విద్యార్థులకు మెరుగైన వైద్య సదుపాయాలు, అవసరమైన చికిత్స అందించాలని కోరారు. ఈ సందర్భంగా నెమలికొండ వేణుమాధవ్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



ఒకే బెడ్‌పై ఇద్దరు, ముగ్గురు చిన్నారులా?



సదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఒకే బెడ్‌పై ఇద్దరు, ముగ్గురు చిన్నారులకు వైద్యం అందిస్తున్న పరిస్థితిని చూసి వేణుమాధవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నారులకు సరిపడా బెడ్లు, వైద్య సదుపాయాలు కల్పించి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. పసి పిల్లల ప్రాణాల విషయంలో నిర్లక్ష్యానికి తావు ఉండకూడదు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఆసుపత్రుల్లో మౌలిక వసతులను మెరుగుపరచాలి అని వేణుమాధవ్ అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, మౌలిక వసతులపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెంటనే సమీక్ష నిర్వహించి పరిస్థితులను మెరుగుపరచాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ మద్ది శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకులు శంకర్ నాయక్, కృష్ణారెడ్డి, పరమేశ్వర్, బస్వరాజ్, బెస్త రాము, నర్సిములు, వాజీద్, శ్రీనివాస్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక కళ్యాణోత్సవం

**సదాశివపేట. సెప్టెంబర్ 18. (సిరిన్యూస్)**

శ్రీ బోలేనాథ్ గణేష్ సేవా సమితి ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఉత్సవ విగ్రహాలకు ఔషధీ స్నానము, పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలియజేశారు. సాయంకాలం నిత్య పూజ అనంతరము సిద్ధి బుద్ధి సమేత విగ్నేశ్వర కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా శాస్త్రవేత్తముగా స్వామి వార్ల వైదిక నిర్వహణలో నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ సిద్ధి బుద్ధి సమేత విగ్నేశ్వర కళ్యాణ క్రతువు లోక కళ్యాణం కోసం నిర్వహిస్తున్నట్లు మన ప్రాంతము,మన రాష్ట్రము,



మన దేశము అంతా కూడా సుభిక్షంగా,సస్య శ్యామలంగా, ఉండాలని గొప్ప సంకల్పంతో ఈ కళ్యాణ క్రతువు నిర్వహించినట్లు అన్నారు. అన్ని విగ్నాలను తొలగించే గణపయ్య కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో పుణ్యఫలితాన్ని ఇస్తుందన్నారు. ఈ కళ్యాణ మహోత్సవానికి విచ్చేసినటువం
టి సమస్త భక్తాదులు సైతం లోకమంతా సుభిక్షంగా ఉండాలి కరువు కాటకాలు ఏవి రాకుండా మమ్ము కాపాడయ్యా గణపయ్య అని గణపయ్యకు నీరాజనాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. కళ్యాణ మహోత్సవ అనంతరము మహా మంగళహారతి మహా ప్రసాద నివేదన చేసినట్లు నిర్వాహకులు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు నాయకులు, విష్ణువర్ధన్ రెడ్డి, శరత్చంద్ర, భరత్, ప్రభాకర్, రామ్ శెట్టి, గోపాల్ రెడ్డి, విశ్వనాథ్, కార్తీక్, అచ్యుత్, మరియు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# అన్నదాన వితరణలో పాల్గొన్న తహసిల్దార్ ఎస్సై

**కొల్చారం సెప్టెంబర్ 18 (సెరి న్యూస్)**

మండల కేంద్రమైన కొల్చారంలో శుక్రవారం నాడు ఘనంగా శ్రీ హనుమాన్ వినాయక మండలి అన్నదాన కార్యక్రమం .మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో శుక్రవారం శ్రీ హనుమాన్ వినాయక మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్చారం తహసీల్దార్ శ్రీనివాస్ చారి, ఎస్సై మహమ్మద్ మోహినుద్దీన్ వినాయక మండపానికి విచ్చేసి గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్ చారి, ఎస్సై మహమ్మద్ మోహినుద్దీన్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన అధికారులను వినాయక మండలి సభ్యులు శాలువాలతో సన్మానించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోరంపల్లి రాణి గోపి, వార్డు సభ్యులు రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, పాంద్ర వెంకటేష్, తిమ్మన్నగారి ఆంజనేయులు, పట్లోరి నర్సిములు, మనోహర్, అఖిల్, రితిన్, సత్యనారాయణ, తెనుగు శేఖర్, రామ గౌడ్, శేఖర్, సార రామకృష్ణ, వడ్ల శివ, సుదర్శన్, దుర్గ ప్రసాద్ గౌడ్, వనమాల అనిల్, శ్రీధర్, చిన్న రాములు, చెన్నయ్య, ఆనంద్, పాంద్ర శ్రీనివాస్, శ్రీశైలం, నాగరాజు, శేఖర్, సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, రాజు, వంశీ, సంపత్, శివ, లంబాడి శ్రీనివాస్, ప్రవీణ్, రాము, కుమ్మరి నాగరాజు, సంజీవ్ రావు తదితరులు పాల్గొన్నారు. వివిధ



పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, మండప నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# పోక్సో కేసు నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష

- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు.

**మెదక్ సెప్టెంబర్,18(సిరి న్యూస్)**

బాలికను వెంటాడుతూ, బెదిరింపులకు పాల్పడిన పోక్సో కేసులో నిందితుడికి ప్రత్యేక పోక్సో కోర్టు రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధించినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు.మెదక్ పట్టణానికి చెందిన రాహుల్ 17 ఏళ్ల బాలికను వెంటాడుతూ, తనతో మాట్లాడకపోతే చనిపోతానంటూ బెదిరించినట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు.బాలికతో దిగిన ఫొటోను వాట్సాప్ స్టేటస్, డీపీగా పెట్టుకుని 'నా భార్య' అని రాసినట్లు ఫిర్యాదులో పేర్కొంది. నిందితుడి వేధింపుల కారణంగా తీవ్ర మనస్తాపానికి గురైన బాలిక తనకు హాని చేసుకునే ప్రయత్నానికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొందన్నారు.ఈ ఘటనపై అప్పటి మెదక్ టౌన్ సీఐ మధు 2022 అక్టోబర్‌లో కేసు నమోదు



చేసి సమగ్రంగా దర్యాప్తు నిర్వహించారు. కీలక సాక్ష్యాధారాలను సేకరించి, అనంతరం ఎస్ఐ మల్లారెడ్డి పూర్తి సాక్ష్యాధారాలతో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు.కేసు విచారణ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్య బలమైన వాదనలు వినిపించారు. పోలీసులు సమర్పించిన సాక్ష్యాధారాలను పరిశీలించిన ప్రత్యేక పోక్సో కోర్టు న్యాయమూర్తి ఆర్.ఎం. సుభావాలి నిందితుడిని దోషిగా నిర్ధారిస్తూ రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ.20,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ సందర్భంగా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మహిళలు, బాలికల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. బాలికలను వేధించడం, వెంటాడడం, బెదిరించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాధితులు భయపడకుండా వెంటనే తల్లిదండ్రులు లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కేసులో లైజనింగ్ అధికారులు ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ కృష్ణ గౌడ్, సీడీఓ రమయ్య, లీగల్ అడ్వైజర్ శ్వేత సహకరించారని ఎస్పీ తెలిపారు.

# గోపనపల్లిలో ఒరిగిన భవనం!

## ఎన్టీఆర్ నగర్‌లో ఒరిగిన నాలుగంతస్తుల భవనం



- అంజయ్యనగర్ కూల్చివేత నుంచి తేరుకోకముందే మరో షాక్
- 30–40 గజాల స్థలంలో పేకమేడల నిర్మాణం.. స్థానికులు భయాందోళన

శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 18(సిరి న్యూస్):

ఇటీవల కాలంలో కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్యనగర్‌లో ఇటీవల నిర్మాణంలో ఉన్న భవనం కుప్పకూలి ఇద్దరు కార్మికులు మరణించిన ఘటన ఇంకా మనసుల్లోంచి తొలగకముందే గోపనపల్లి ఎన్టీఆర్ నగర్‌లో మరో భవనం ప్రమాదకరంగా ఒరిగిపోయింది. దీంతో స్థానికుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.ఎన్టీఆర్ నగర్‌లో కేవలం 30 నుంచి 40 గజాల ఇరుకు స్థలంలో నిర్మించిన నాలుగంతస్తుల భవనం ఒకవైపునకు వంగిపోయినట్లు స్థానికులు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా, సెట్‌బ్యాక్‌లు లేకుండా చేపట్టిన నిర్మాణమే భవనాన్ని ఈ స్థితికి తీసుకొచ్చిందని వారు ఆరోపిస్తున్నారు. భవనం మరింతగా ఒరిగితే పక్కనే ఉన్న ఇళ్లకు, వీధిలో తిరిగే ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని భయపడుతున్నారు. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని 49వ సర్కిల్ ప్రాంతంలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత కాకుండా, ముందుగానే ప్రమాదకర భవనాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.విషయం తెలిసిన సీఎంసీ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించనున్నట్లు తెలిపారు. నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా, నిబంధనలు పాటించారా, ప్రస్తుతం భవనం ఎంతమేర ప్రమాదకరంగా ఉందనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని, ప్రజలకు ముప్పు ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# మెదక్ టూరిజంపై స్పెషల్ పోకస్

- ఈనెల 27న పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి.
- ప్రముఖ పర్యాటక ప్రాంతాలు పర్యాటక శోభ ఉట్టిపడేలా తుది మెరుగులు.
- పర్యాటక దినోత్సవం రోజున టికెటింగ్ సిస్టం
- ప్రారంభోత్సవం.
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.






మెదక్ సెప్టెంబర్,18(సిరి న్యూస్)

మెదక్ జిల్లా టూరిజం పై స్పెషల్ పోకస్ చేసి టూరిజం అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా టూరిజం రెండో విడత అభివృద్ధి కమిటీ సమావేశం కమిటీ సభ్యులు,అధికారులతో సమావేశం నిర్వహించారు. హైదరాబాదు నుండి గూగుల్ మీట్ ద్వారా టూరిజం అధికారులు పాల్గొన్నారు.ముందుగా గతంలో మొదటి విడత టూరిజం అభివృద్ధి కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలు తీసుకున్న తుది నిర్ణయాలపై సమగ్రంగా స్టేట్ టూరిజం అధికారులకు కలెక్టర్ వివరించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, తెలంగాణ రాష్ట్ర పర్యాటక (టూరిజం) శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్ సలహాలు సూచనలు చేశారు. మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు సహాయ సహకారాలతో, టూరిజం అభివృద్ధిలో సెంట్రల్ ఫండ్స్ మంజూరిలో మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ప్రత్యేక శ్రద్ధతో మెదక్ టూరిజం అభివృద్ధిలో ముందుకు పోతున్నామన్నారు. మెదక్ జిల్లాలో ప్రముఖ ఉత్తమ పర్యాటక ప్రదేశాలు, పర్యాటకులు బస చేయడానికి హోమ్ స్టేలు ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకున్నట్లు, ప్రధాన పర్యాటక ప్రాంతాలతో పాటు అలాగే మెట్ల బావి, వెల్దుర్తి తోరణం తుది మెరుగులు రూపుదిద్దుకునేలా చర్యలు తీసుకోవడం, టూరిస్ట్ గైడ్, సెక్యూరిటీ పర్సన్, హౌస్ కీపింగ్ వీరందరిని నియమించేలా చర్చించుకున్నట్లు తెలిపారు.మెదక్ పోర్ట్ నందు ప్రముఖ పర్యాటక ప్రాంతాలను సందర్శించడానికి టికెటింగ్ సిస్టం పర్యాటక దినోత్సవం రోజు ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. సోషల్ మీడియా యూజర్స్ మెదక్ పర్యాటక ప్రాంతాలను ప్రమోట్ చేసే విధంగా భాగస్వాములు కావాలని. చెప్పారు మెదక్ పోర్ట్ టూరిజం నిధుల కోసం ఉన్నత అధికారులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో గూగుల్ మీట్లో హైదరాబాదు నుండి డైరెక్టర్ ఆఫ్ టూరిజం రంజిత్ నాయక్, డైరెక్టర్ ఆఫ్ ఆర్కియాలజీ హెరిటేజ్ అర్జున్ రావు, టూరిజం కార్పొరేషన్ రామకృష్ణ, టూరిజం కార్పొరేషన్ డిఈ శ్రీశైలం, డెక్కన్ టెరైన్ ప్రైవేట్ కన్సల్టెన్సీ మీర్ ఖాన్,టూరిజం అభివృద్ధి అధికారి జెడ్పిసిఇఓ ఎల్లయ్య, డీఎఫ్ఓ జోజి , డి పి ఆర్ వో రామచంద్ర రాజు, డి ఆర్ డి వో శ్రీనివాస్ రావు, ఈ డి యం సందీప్, మున్సిపల్ కమిషనర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రాపాక విజయరాజు తల్లిని పరామర్శించిన ఎంపీ రఘునందన్‌రావు

- త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించిన మెదక్ ఎంపీ.. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన నాయకులు



సంగారెడ్డి, సెప్టెంబర్ 18 : (సిరి న్యూస్)

ఇటీవల గుండె శస్త్రచికిత్స చేయించుకుని ప్రస్తుతం కోలుకుంటున్న డిజెఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు, జర్నలిస్ట్ రాపాక విజయరాజు తల్లిని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్‌రావు పరామర్శించారు. శుక్రవారం ఆమె నివాసానికి వెళ్లిన ఎంపీ రఘునందన్‌రావు, ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచనలు పాటిస్తూ మందులు క్రమం తప్పకుండా వాడుతూ తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఆమె త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాపాక విజయరాజు, ఆయన సతీమణి విజయలక్ష్మి, ఇతర కుటుంబ సభ్యులతో ఎంపీ రఘునందన్‌రావు ఆత్మీయంగా మాట్లాడారు. గుండె శస్త్రచికిత్స అనంతరం ఆమె ఆరోగ్య పరిస్థితి, వైద్యులు అందిస్తున్న సూచనలు, ప్రస్తుతం కొనసాగుతున్న చికిత్స తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఎంపీ రఘునందన్‌రావుతో పాటు తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్, డిజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తలారి యాదగిరి తదితరులు రాపాక విజయరాజు తల్లిని పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు.

# పరీక్షలనైనా బహిష్కరిస్తాం...

- నో అటెండెన్స్...నోట క్లాసెస్
- అందోలు బాలికల పాలిటెక్నిక్‌లో వినూత్న నిరసన
- జీఓ 97ను రద్దు చేయాల్సిందేనంటూ నిరసన
- డిమాండ్ పాటలతో బతుకమ్మ ఆటలు

జోగిపేట, సెప్టెంబర్ 18, (సిరి న్యూస్):

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఓ 97ను రద్దు చేసే వరకు తమ నిరసనను కొనసాగిస్తామని, అవసరమైతే పరీక్షలను కూడా బహిష్కరిస్తామని, అటెండెన్స్‌కు అటెండ్ కామని, తరగతులకు రామని అందోలు బాలికల హస్టల్ విద్యార్థినిలు తేగేసీ చెబుతున్నారు. జీఓను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గత 20 రోజులుగా అందోలు పాలిటెక్నిక్ విద్యార్థినిలు ఆందోళన చేపడుతున్న విషయం తెలిసిందే. శుక్రవారం నాడు 400కుపైగా విద్యార్థినిలంతా తరగతులను బహిష్కరించి తమ కళాశాల ఆవరణలోని ఖాళీ ప్రదేశంలో బతుకమ్మ ఆడుతూ గంట సేపు నిరసనను తెలియజేసారు. జీఓ 97ను ఉయ్యాలో... రద్దు చేయాలి ఉయ్యాలో... పేదల కోసం ఉయ్యాలో... పాలిటెక్నిక్‌లు ఉయ్యాలో... ఆ శక్తి ..ఈ శక్తి ఉయ్యాలో... కన్ఫ్యూజన్ వద్దమ్మా ఉయ్యాలో... ఒక్కటే ఎస్‌బీటెట్ ఉయ్యాలో...కాపాడుకుందాం ఉయ్యాలో అంటూ పాడుతూ నాలుగు లైన్లలో చుట్టూ తిరుగుతూ పాట పాడుతూ బతుకమ్మ ఆట తీరులో నిరసన తెలియజేసారు. తరగతులను బహిష్కరించి 400 మందికి పైగా విద్యార్ధినిలు కళాశాల ఆవరణలోని ఖాళీ ప్రదేశంలో బతుకమ్మ ఆట ఆడుతూ

నిరసన తెలియజేసారు. గంటకు పైగా ఎండలోనే బతుకమ్మ ఆటను ఆడుతూ నిరసన తెలిపారు. జీఓ 97ను రద్దు చేసేంతవరకు ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్‌లో పాల్గొనమని, పరీక్షలకు కూడా హాజరు కామని విద్యార్ధినిలు ప్రకటించారు. కళాశాలలో తరగతులకు హాజరుకామని, ఎఫ్ఆర్ఎస్ (ఫేస్ రికగ్నైజేషన్ సిస్టం) అంటెన్స్ కూడా వేసుకోమని ప్రిన్సిపాల్‌కు లిఖిత పూర్వకంగా తెలియజేసారు. కళాశాల ఆవరణలో మహిళా పోలీసులతో పికెటింగ్‌ను ఏర్పాటు చేసారు. ఈ రోజు నుంచి జరగాల్సిన పరీక్షలను మరోసారి వాయిదా వేసారు. ఎస్ఐ శ్రీకాంత్, ఎస్ఐ 2 దుర్గయ్యలు పర్యవేక్షించారు.






# గణేష్ మండపాల్లో సింధు ఆదర్శ్ రెడ్డి ప్రత్యేక పూజలు



రామచంద్రాపురం, సెప్టెంబర్ 18 (సిరి న్యూస్):

భారతీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి డివిజన్ పరిధిలోని పలు గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఓల్డ్ ఎంఐజీ కాలనీ, బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్, బాంబే కాలనీ, మల్లికార్జున్‌నగర్‌లోని గణేష్ మండపాలను సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు, యువతతో కలిసి అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో,శాంతియుతంగా నిర్వహిస్తున్న యువతను సింధు ఆదర్శ్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భాస్కర్ ముదిరాజ్, రాకేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్టుల ఫోరమ్ (డి జె ఎఫ్)11వ రాష్ట్ర మహాసభ



హత్నూర సెప్టెంబర్ 18 ,(సిరి న్యూస్)

అక్టోబర్ 7 నుంచి మొదలయ్యే డి జె ఎఫ్ మహాసభల కరపత్రిక ను శుక్రవారం హత్నూర మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ ఫర్వీన్ షేక్, ఇంచార్జ్ ఎంపీడీవో మహమ్మద్ యూసుఫ్, ఎస్సై శ్రీధర్ రెడ్డి లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దళిత జర్నలిస్టుల ఫోరమ్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు తలారి యాదగిరి మాట్లాడుతూ దళిత జర్నలిస్టులు నిత్యం ప్రభుత్వాలకు ప్రజలకు వారధిగా సేవలు అందిస్తున్నప్పటికీ ఎలాంటి సంక్షేమ పథకాలకు నోచుకోవడం లేదని అన్నారు. వర్కింగ్ దళిత జర్నలిస్టులకు ప్రభుత్వం అభయ హస్తం కింద 12లక్షలు, హెల్త్ కార్డులు, ఇల్లస్థలాలు, ఇండ్లు మంజూరు కోసం కోరారు . సంగారెడ్డిలో జరుగు రాష్ట్ర 11 వ మహాసభలలో దళిత జర్నలిస్టుల సంక్షేమ పథకాలను అమలు చేయాలన్న డిమాండ్లు ప్రవేశపెట్టనున్నామని అన్నారు. జిల్లాలోని ప్రతి దళిత జర్నలిస్టు మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవదాస్, ఉమ్మడి మెదక్ అధ్యక్షులు రేపాక విజయ్ రాజు, జిల్లాకమిటి సలహాదారు మీనంపల్లి కిషన్ రావు,జిల్లాకార్యదర్శి ముక్కగళ్ళ యాదన్న ,కార్య వర్గ సభ్యులు పరమేశుల కిష్టయ్య , మల్లేశం పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడితో బోయవాడ యూత్ భక్తి చాటింపు..



హత్నూర, సెప్టెంబర్ 18 (సిరి న్యూస్):

హత్నూర మండల కేంద్రంలోని బోయవాడ యూత్ ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు యువకులు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించడం ద్వారా ఇతరులకు కూడా అవగాహన కల్పిస్తున్నామని బోయవాడ యూత్ సభ్యులు పేర్కొన్నారు. యువతలో భక్తితో పాటు పర్యావరణంపై బాధ్యత పెంచేలా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.

# తండాల్లో వెల్లి విరుస్తున్న భక్తి భావం

పెద్ద శంకరం పేట, సెప్టెంబర్ 18, (సిరి న్యూస్):



సనాతన ధర్మ పరిరక్షణ, మత మార్పిడుల నివారణ అనేది కేవలం గణపతి నవరాత్రి ఉత్సవాలు తోనే సాధ్యం. పెద్ద శంకరం పేట జాతీయ రహదారి కీ ఆనుకొని ఉన్న రాఘువాని తాండాలో ప్రజలు భక్తులు విశేషంగా అత్యంత భక్తి, శ్రద్ధ లతో ఎంతో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. గిరిజన సోదరులు, ప్రతి రోజు వివిధ రకాల నైవేద్యాల తో పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంచి పెడుతున్నారు. ఇది హర్షించ దగ్గ విషయమని రాష్ట్ర డీ డి ఎన్ అర్చక సంఘం ఉపాధ్యక్షులు గుడి చంద్ర శేఖర్ ఒక ప్రకటన లో తన అభిప్రాయం వెలిబుచ్చారు. ప్రతి రోజూ మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పూజా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారన్నారు.

# డీజే శబ్దాలు లేకుండా గణేష్ నిమజ్జనం జరుపుకోవాలి




- డీజే నిర్వాహకులకు పోలీసుల కౌన్సెలింగ్
- తహశీల్దార్ ఎదుట బైండోవర్
- గుమ్మడిదల ఎస్ఐ అనిల్ కుమార్

**గుమ్మడిదల, సెప్టెంబర్ 18 (సిరి న్యూస్):**

గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. నిమజ్జన సమయంలో డీజే సౌండ్స్ వినియోగించకుండా, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని గుమ్మడిదల మండల పరిధిలోని డీజే నిర్వాహకులు, యాజమానులకు ఎస్సై అనిల్ కుమార్ సూచించారు. ఈ మేరకు మండలంలోని డీజే నిర్వాహకులు, యాజమానులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. గణేష్ నిమజ్జనాన్ని శాంతియుతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించి డీజే సౌండ్స్ వినియోగించడం, ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా వ్యవహరించడం వంటి చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. అనంతరం డీజే నిర్వాహకులను మండల తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. నిమజ్జన కార్యక్రమం సజావుగా సాగేందుకు సహకరించాలని అధికారులు కోరారు.

# బిహెచ్ఈఎల్ ఈడీ వై. శ్రీనివాస రావుకు ఘన సన్మానం



**రామచంద్రాపురం, సెప్టెంబర్ 18 (సిరి న్యూస్):**

బిహెచ్ఈఎల్ రామచంద్రాపురం యూనిట్‌లో హెచ్‌పీఈపీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా సేవలందిస్తున్న శ్రీనివాస రావు సెప్టెంబర్ 24న పదవీ విరమణ చేయనున్న సందర్భంగా యూనిట్‌లోని గుర్తింపు పొందిన కార్మిక సంఘాల ప్రతినిధులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. బిహెచ్ఈఎల్ వర్కర్స్ యూనియన్ (బీడబ్ల్యూయూ-ఏఐటీయూసీ) అధ్యక్షుడు ఎస్.డి.వి. కృష్ణరాజు, కార్యవర్గ సభ్యులు, ప్రతినిధులతో కలిసి శ్రీనివాసరావును సన్మానించగా, బిహెచ్ఈఎల్ నేషనల్ ఎంప్లాయీస్ యూనియన్ కాంగ్రెస్ (బీఎన్ఈయూసీ-ఐఎన్‌టీయూసీ) అధ్యక్షుడు ఎం.ఏ. రెహమాన్, కార్యవర్గ సభ్యులు, యూనియన్ సభ్యులు కూడా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు శ్రీనివాసరావుతో తమకున్న అనుబంధాన్ని, ఆయన సేవాకాలంలో అందించిన నాయకత్వం, మార్గదర్శకత్వాన్ని స్మరించుకున్నారు. ఉద్యోగులతో ఆయన కొనసాగించిన సానుకూల సంబంధాలను ప్రశంసించారు. యాజమాన్యం, ఉద్యోగులు, కార్మిక సంఘాల మధ్య పరస్పర గౌరవం, సుహృద్భావానికి ఈ కార్యక్రమాలు ప్రతీకగా నిలిచాయి. శ్రీనివాసరావు ఆరోగ్యంగా, ఆనందంగా, ప్రశాంతమైన పదవీ విరమణ జీవితాన్ని గడపాలని యూనియన్ ప్రతినిధులు ఆకాంక్షించారు.




# జిల్లా ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి



- గణనాధుని శోభాయాత్ర ప్రశాంతంగా నిర్వహించాలి.
- భక్తి భావం ఉప్పొంగేలా పూజా కార్యక్రమాలు నిర్వహణ.
- జిల్లా కలెక్టర్ ప్రతి మా సింగ్.

**మెదక్ సెప్టెంబర్,18(సిరి న్యూస్)**

జిల్లా సమీకృత కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు భక్తిశ్రద్ధలతో ప్రతిష్టించిన బొజ్జ గణపయ్యకు జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గణనాథుడికి పుష్పాలు సమర్పించి, ప్రత్యేక పూజలు, హారతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. వినాయక చవితి ఉత్సవాలు శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో సాగాలని ఆకాంక్షించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయం ..గణనాథుడి నిమజ్జనం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ ప్రాంగణంలో అదనపు కలెక్టర్ నగేష్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అన్నదాన నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, ఎస్సీ కార్పొరేషన్ విజయలక్ష్మి,ఎస్సీ వెల్ఫేర్ అధికారిని సింధు, కలెక్టరేట్ కార్యాలయ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలే ప్రాధాన్యం అభివృద్ధి పనులకు పెద్దపీట

- రూ.63 లక్షలతో మౌలిక వసతుల పనులకు శ్రీకారం
- దుర్గమ్మ దేవాలయం మార్గంలో సీసీ రోడ్డు, భూగర్భ మురుగు కాలువల నిర్మాణం

**గుమ్మడిదల, సెప్టెంబర్ 18 (సిరి న్యూస్):**



ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి, వారి సమస్యలకు ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చూపుతూ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ అన్నారు. గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని దుర్గమ్మ దేవాలయం మార్గంలో సుమారు రూ.63 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, భూగర్భ మురుగు కాలువ, తాగునీటి పైపులైన్ నిర్మాణ పనులకు శుక్రవారం వార్డు కౌన్సిలర్లతో కలిసి చైర్మన్ కుమార్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిత్యజీవితంలో ఎదురయ్యే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని అవసరమైన ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. కేవలం రహదారుల నిర్మాణానికే పరిమితం కాకుండా మురుగు నీటి పారుదల వ్యవస్థ, తాగునీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాలను సమగ్రంగా మెరుగుపరచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. దుర్గమ్మ దేవాలయం మార్గంలో సీసీ రోడ్డు నిర్మాణంతో స్థానికుల రాకపోకలకు సౌకర్యం కలగనుండగా, భూగర్భ మురుగు కాలువల నిర్మాణంతో మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో రహదారులు,
మురుగు కాలువలు, తాగునీటి సరఫరా వంటి ప్రాథమిక సౌకర్యాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. తాగునీటి పైపులైన్ పనులతో నీటి సరఫరా వ్యవస్థ కూడా మెరుగుపడుతుందని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రజల అవసరాలను గుర్తిస్తూ మరిన్ని అభివృద్ధి పనులను దశలవారీగా చేపడతామని చైర్మన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కత్తుల రమేష్, రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు మంద బలరాం రెడ్డి, పడమటి లక్ష్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, వెంకట్రాం రెడ్డి, సత్యనారాయణ, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, గ్రామ పెద్దలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నిమర్జనం సమయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- వినాయక మండపాల నిర్వాహకులకు మున్సిపల్ చైర్మన్ విజ్ఞప్తి
- చెరువుల వద్ద క్రేన్ల ఏర్పాటు
- భక్తులు నిబంధనలు పాటించాలి
- యువత అత్యుత్సాహానికి దూరంగా ఉండాలి
- హమున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్

**గుమ్మడిదల, సెప్టెంబర్ 18 (సిరి న్యూస్):**

వినాయక నిమజ్జన ప్రదేశాల్లో భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ తెలిపారు. వినాయక మండపాల నిర్వాహకులకు సూచనలు సలహాలు అందజేశారు. ఈ మధ్యన సమయంలో ఇబ్బందులకు తావు లేకుండా మున్సిపల్ ఆధ్వర్యంలో ప్రతిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో పాటు పూర్తి భద్రతతో నిర్వహించుకోవాలని సూచించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపాలిటీ పరిధిలోని ఐదు గ్రామాల్లోని చెరువుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. విగ్రహాలను సురక్షితంగా నిమజ్జనం చేసేందుకు ఆయా చెరువుల వద్ద క్రేన్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఉత్సవ నిర్వాహకులు, భక్తులు మున్సిపల్ సిబ్బంది సూచనలు పాటిస్తూ నిమజ్జన




కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించుకోవాలని కోరారు. నిమజ్జన ప్రదేశాల్లో భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా యువత అత్యుత్సాహానికి దూరంగా ఉండాలని, ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అజాగ్రత్తకు పాల్పడవద్దని సూచించారు. చెరువుల్లోకి దిగి విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ప్రయత్నించకుండా, అధికారులు ఏర్పాటు చేసిన క్రేన్లను మాత్రమే వినియోగించాలని స్పష్టం చేశారు. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళల భద్రతపై కూడా నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ప్రతి ఒక్కరూ భద్రతా నిబంధనలు పాటిస్తూ అధికార యంత్రాంగానికి సహకరించాలని, భక్తిభావంతో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా పూర్తి చేసుకోవాలని చైర్మన్ విజ్ఞప్తి చేశారు.

# పెయింటింగ్ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వాలు చేయూతనివ్వాలి

- యూనియన్ బలోపేతంతో కార్మికుల హక్కుల పరిరక్షణకు కృషి
- శ్రీ మల్లికార్జున పెయింటింగ్ యూనియన్ మండల అధ్యక్షుడు గోమని కృష్ణవంశీ

**గుమ్మడిదల, సెప్టెంబర్ 18 (సిరి న్యూస్):**

పెయింటింగ్ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వాలు అండగా నిలిచి, వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని శ్రీ మల్లికార్జున పెయింటింగ్ యూనియన్ మండల అధ్యక్షుడు గోమని కృష్ణవంశీ కోరారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల పరిధిలోని పెయింటింగ్ కార్మికులు తమ సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ కోసం శ్రీ మల్లికార్జున పెయింటింగ్ యూనియన్‌ను ఏర్పాటు చేసుకున్నారు. శుక్రవారం జిల్లా నాయకులు దావీద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోమని కృష్ణవంశీ మాట్లాడారు. పెయింటింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం గుర్తించి పరిష్కరించాలని కోరారు. కార్మికులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం యూనియన్ తరఫున నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. కార్మికులందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు పరిష్కారం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ



సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శిగా కే. సురేష్, ఉపాధ్యక్షుడిగా ఆర్. నరసింహ, కార్య నిర్వహణ అధ్యక్షుడిగా వెంకట్, కోశాధికారిగా సాయి కుమార్, సహాయ కార్యదర్శిగా వెంకట స్వామి, నిర్వాహకుడిగా నందం శివకుమార్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు, పెయింటింగ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చే బాధ్యతను మంత్రి కోమటిరెడ్డి తీసుకోవాలి





- ఎమ్మెల్సీ, సిపిఐ జిల్లా కార్యదర్శి నెలికంటి సత్యం
- ఇంటి స్థలాలు వచ్చేవరకు జర్నలిస్టులకు మద్దతు
- బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి

**నల్లగొండ, సెప్టెంబర్ 18, సిరి న్యూస్:**

నల్లగొండలో 30 ఏళ్లుగా ఇంటి స్థలం పొందక ఇబ్బందులు ఎదుర్కొంటున్న జర్నలిస్టులకు తక్షణమే ఇంటి స్థలమిచ్చే బాధ్యతను జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. నల్లగొండలో జర్నలిస్టులకు ఇంటి స్థలాల కోసం టి యూడబ్ల్యూజే (ఐజేయు) నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రెండు రోజుల రిలే నిరాహార దీక్షలను శుక్రవారం నాడు కలెక్టరేట్ ఎదుట ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూనే తమ కుటుంబంలో బాధలు ఉన్నప్పటికిని, కుటుంబ సభ్యులకి అనారోగ్యం ఉన్నప్పటికిని బయటికి చెప్పుకోకుండా ఈరోజు ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతుంటారని అన్నారు. అలాంటి జర్నలిస్టులకు నల్లగొండలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంతోపాటు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇవ్వడానికి ఏమి ఇబ్బంది ఉందని ప్రశ్నించారు. హైదరాబాద్ వంటి నగరంలో కోట్ల రూపాయల విలువైన భూములతో పాటు, నల్లగొండలో విలువైన స్థలాలు ఇండ్లు క్రమబద్ధీకరణ పేరుతో అడ్డికి పావుశేరు అన్న విధంగా కట్టబెడుతున్న ప్రభుత్వం జర్నలిస్టులకు 200 గజాల నుంచి 300 గజాల ఇంటి స్థలాలు ఇస్తే నష్టం ఏమీ ఉంటుందని అన్నారు. 30 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా మంత్రిగా నల్లగొండ నియోజకవర్గం నుంచి ఉన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండలో జర్నలిస్టులకు నల్లగొండలో ఇంటి స్థలం ఇవ్వడంలో నిర్లక్ష్యం చేయడం బాధాకరమన్నారు. నల్లగొండలో జర్నలిస్టు చేసిన పోరాటానికి భారత కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని, పోరాటం సఫలీకృతం కావాలని ఆకాంక్షించారు. నల్లగొండలో జర్నలిస్టులకు ఇంటి స్థలం లేని విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి, తీసుకెళ్తానన్నారు. గతంలో శాసనమండలిలో జర్నలిస్టుల సమస్యలపై ప్రస్తావించానని, రాబోయే శాసన మండలి సమావేశాల్లో కూడా ఓసారి ప్రత్యేకంగా నల్లగొండ జర్నలిస్టుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారని హామీ ఇచ్చారు.

**జర్నలిస్టుల కోసం మంత్రి కార్యాలయం ముట్టడిస్తా : నాగం**

నల్లగొండలో జర్నలిస్టులకు ఇంటి స్థలం ఇవ్వకుండా సంవత్సరాల తరబడినిర్లక్ష్యం చేస్తున్నందుకు నిరసన గా జర్నలిస్టుల పక్షాన పోరాటం నిర్వహిస్తామని బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగము వర్షిత్ రెడ్డి తెలిపారు. జర్నలిస్టుల తొలిరోజు దీక్షలకు మద్దతు పలికిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులో తరఫున మంత్రికోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. గత ప్రభుత్వంతోపాటు ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టులకు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం సమంజసం కాదన్నారు. యూనియన్ రాష్ట్ర నాయకులు పి. ప్రభాకర్ రెడ్డి, యూసుఫ్ బాబు పాల్గొని మాట్లాడారు. ఈ దీక్షలకు సిపిఐ జిల్లా సహాయ బీకార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి.సలీం, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, నల్లగొండ పార్లమెంటు టిడిపి కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి, 36 డివిజన్ గంట్ల అంత రెడ్డి, నాయకులు తేలు రవి, బిజెపి నాయకులు పాలకూరి రవి సంఘీభావం తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి నాయకులు జక్కల పరమేష్ ఎస్ కే సలీం దోటి శ్రీనివాస్ జిల్లా యాదయ్య అశ్వక్ మదనా చారి కత్తుల యాదగిరి, వంగాల శ్రీనివాస్ రెడ్డి, చింత యాదగిరి, సయ్యద్, తెలగమల్ల దశరథ, తదితరులు దీక్షలో పాల్గొన్నారు. ప్రెస్ క్లబ్ ఆఫ్ నిడమనూరు సంఘీభావం... జిల్లా కలెక్టరేట్ వద్ద జర్నలిస్ట్ సంఘం నాయకులు చేస్తున్న రిలే దీక్షలకు ప్రెస్ క్లబ్ ఆఫ్ నిడమనూరు శుక్రవారం సంఘీభావం తెలిపారు. నల్లగొండలో జరుగుతున్న దీక్షలకు హాజరయి , దీక్షలు చేస్తున్న వారిని అభినందించారు. సంఘీభావం తెలిపిన వారిలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కే. బాలకోటి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బత్తుల సూరయ్య, కోశాధికారి జువ్వి రాజు, జిల్లా ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి చీదల్ల నరహరి తదితరులు ఉన్నారు.

# చర్చకు సిద్ధం - మీరు సిద్ధమా

- ధరణి భూ వ్యవహారాలపై చర్చకు సిద్ధం -
- భూముల వివరాలను ప్రజల ముందు ఉంచాలి
- కాంగ్రెస్ నేతలు సవాల్
- ధరణి, భూ రికార్డులు, నిషేధిత జాబితా అంశాలపై చర్చలు జరపాలి
- భూభారతితో సమస్యలు పరిష్కారం
- ఆవుల రాజిరెడ్డి



**నర్సాపూర్ సెప్టెంబర్ 18 (సిరి న్యూస్)**

భూ వ్యవహారాలపై
ధరణి వ్యవస్థ పై భూ సమస్యలు ధరణి, భూ రికార్డులు, నిషేధిత జాబితా తదితర అంశాలపై టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి శుక్రవారం సమావేశం నిర్వహించారు ధరణి లో భూ సమస్యలు పరిష్కారమయ్యాయని గత ప్రభుత్వం చెప్పినప్పటికీ, భూ హక్కులు, రికార్డుల మార్పులు, నిషేధిత జాబితా వంటి అంశాలపై అనేక సమస్యలు ఉన్నాయని ధరణి వ్యవస్థలో తలెత్తిన సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం సమగ్ర పరిశీలన అవసరమని ప్రస్తుత ప్రభుత్వం చెబుతోంది.అని అన్నారు కేటీఆర్ హరీశ్ రావు నిన్న ప్రెస్‌మీట్‌లో చేసిన వ్యాఖ్యలకు దమ్ముంటే మీ వద్ద ఉన్న భూ వివరాలను పూర్తిగా ప్రజల ముందుంచండి. భూములపై నిజమైన చర్చకు మేము సిద్ధంగా ఉన్నాం" అని వారు సవాల్ చేశారు.గతంలో తమ వద్ద పరిమిత భూములు మాత్రమే ఉన్నాయని ప్రకటన చేసిన నేపథ్యంలో ప్రస్తుతం వివిధ వర్గాల నుంచి వస్తున్న భూ ఆరోపణలు, వివరాలపై కూడా స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని. భూముల వివరాలు, రికార్డులు, లెక్కలు ప్రజల ముందుంచితే వాస్తవాలు తెలుస్తాయని అన్నారు భూ సమస్యలపై సభలో సమగ్ర చర్చ జరగాలి భూ వ్యవహారాలపై ఆరోపణలు, ప్రత్యారోపణలకే పరిమితం కాకుండా శాసనసభ వేదికగా గత పాలనలో జరిగిన పరిణామాలు, ధరణి వ్యవస్థలో తలెత్తిన సమస్యలు, ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై సమగ్ర చర్చ జరగాలని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని

**" చర్చకు మేము సిద్ధం...**

నిజాలు చెప్పడానికి మేము సిద్ధం...ప్రజలకు వాస్తవాలు తెలియాలి" అని స్పష్టం చేశారు.భూ సమస్యల పరిష్కారానికి ప్రస్తుత ప్రభుత్వం భూ భారతి ద్వారా భూ పరిపాలనలో సంస్కరణలు చేపడుతోందని ప్రభుత్వ అధికారిక ప్రకటనల్లో పేర్కొందని అన్నారు

**పేదల భూములకు రక్షణే ప్రభుత్వ లక్ష్యం**

22A నిషేధిత జాబితాలో ఉన్న నిజమైన హక్కుదారుల భూముల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో హక్కు దారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయాన్ని వారు గుర్తుచేశారు. అవసరమైన చోట సర్వే నంబర్లకు బైనంబర్లు కేటాయించి హక్కుదారుల సమస్యలను పరిష్కరిస్తామని వెల్లడించారు.

**" ప్రతి ఎకరా కాపాడాలి...**

ప్రతి హక్కుదారుడికి న్యాయం జరగాలి. పేదల భూములు అన్యాయంగా కోల్పోనివ్వం" అన్నారు. నిషేధిత జాబితాలోని అంశాలను లోతుగా పరిశీలించి, భూ సమస్యలకు న్యాయబద్ధమైన, శాశ్వత పరిష్కారం చూపించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

**ఆరోపణలు కాదు... రికార్డులతో మాట్లాడాలి**

భూములపై ఎవరి వద్ద ఎలాంటి వివరాలు ఉన్నాయో వాటిని ప్రజల ముందుంచి, అధికారిక రికార్డుల ఆధారంగా చర్చ జరగాలని కోరారు "ప్రజలను తప్పుదోవ పట్టించే మాటల రికార్డులు, లెక్కలు, వాస్తవాలు ముఖ్యం. భూములపై నిజంగా చర్చ కావాలంటే సభ సజావుగా జరిగేలా సహకరించాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నందిగ్రామ్ ఉపఎన్నికలో మమతకు షాక్

- మమతా వర్గం అభ్యర్థి సంచిత ప్రధాన్ దేవ్ అనూహ్యంగా వైదొలగింపు
- నామినేషన్ల ఉపసంహరణకు ఒక్కరోజు ముందు కీలక నిర్ణయం
- కాంగ్రెస్‌కు పూర్తి మద్దతు ప్రకటించిన మమతా బెనర్జీ
- నబన్నలో సీఎం సువేందు అధికారితో భేటీ అనంతరం నామినేషన్ ఉపసంహరణ
- టీఎంసీ వర్గాలకు వేర్వేరు పేర్లు, గుర్తులు కేటాయించిన ఎన్నికల సంఘం
- బీజేపీ ప్రతిపక్షాలను బలహీనపరుస్తోందని మమతా బెనర్జీ ఆరోపణ

**కోల్‌కతా, సెప్టెంబర్ 18:**

బంగాల్ రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. అక్టోబర్ 6న జరగనున్న నందిగ్రామ్ అసెంబ్లీ ఉపఎన్నికలో మమతా బెనర్జీ వర్గం తరఫున పోటీ చేస్తున్న సంచిత ప్రధాన్ దేవ్ అనూహ్యంగా బరిలో నుంచి తప్పుకున్నారు. నామినేషన్ల ఉపసంహరణ గడువుకు ఒక్కరోజు ముందు ఆమె తన నామినేషన్‌ను వెనక్కి తీసుకున్నారు. దీంతో నియోజకవర్గంలో మమతా వర్గానికి అభ్యర్థి లేకుండా పోయింది.

**కాంగ్రెస్‌కు మద్దతు**

సంచిత ప్రధాన్ దేవ్ నామినేషన్ ఉపసంహరించుకున్న కొన్ని గంటల్లోనే మమతా బెనర్జీ కీలక ప్రకటన చేశారు. నందిగ్రామ్ ఉపఎన్నికలో కాంగ్రెస్‌కు తమ వర్గం పూర్తి మద్దతు ఇస్తుందని వెల్లడించారు. ప్రతిపక్షాల ఐక్యతకు రాహుల్ గాంధీ, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సంఘీభావం ప్రకటించారని తెలిపారు. బీజేపీకి వ్యతిరేకంగా అందరం కలిసికట్టుగా పోరాడతామని స్పష్టం చేశారు.

**నబన్నలో భేటీ తర్వాతే..**

నామినేషన్ ఉపసంహరించుకున్న సంచిత ప్రధాన్ దేవ్ తన భర్త సత్యజిత్‌తో కలిసి బంగాల్ సచివాలయం నబన్నకు వెళ్లారు. అక్కడ సీఎం సువేందు అధికారితో సమావేశమయ్యారు. భేటీ ముగిసిన వెంటనే ఆమె నామినేషన్ ఉపసంహరించుకోవడం రాజకీయంగా చర్చకు దారితీసింది. ఈ పరిణామంపై మమతా వర్గం నుంచి వివరణ వెలువడాల్సి ఉంది.

**టీఎంసీ వర్గాలకు వేర్వేరు గుర్తులు**

టీఎంసీ పేరు, ఎన్నికల గుర్తుపై ప్రత్యర్థి వర్గాల మధ్య వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం శుక్రవారం కీలక నిర్ణయం తీసుకుంది. మమతా నేతృత్వంలోని వర్గానికి 'మమతా ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్' పేరుతో 'ఫుట్‌బాల్ ప్లేయర్' గుర్తును కేటాయించింది. అరూప్ రాయ్ నేతృత్వంలోని వర్గానికి 'డెమొక్రటిక్ తృణమూల్ కాంగ్రెస్' పేరుతో 'ఎన్వలప్' గుర్తును ఇచ్చింది.



**ప్రజాస్వామ్యానికి చీకటి రోజంటూ మమత వ్యాఖ్య**

తమ పార్టీ సాంప్రదాయ ఎన్నికల గుర్తును తొలగించడాన్ని మమతా బెనర్జీ తీవ్రంగా వ్యతిరేకించారు. 28 ఏళ్లుగా తమ పార్టీ వద్ద ఉన్న గుర్తును ఎన్నికల సంఘం ఎలా స్తంభింపజేస్తుందని ప్రశ్నించారు. ఈ పరిణామాన్ని ప్రజాస్వామ్యానికి చీకటి రోజుగా అభివర్ణించారు. దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలను విచ్ఛిన్నం చేసి బలహీనపరచడమే బీజేపీ లక్ష్యమని ఆరోపించారు. టీఎంసీలోని తిరుగుబాటు నేతలు బీజేపీకి పనిచేస్తున్నారని విమర్శించారు. నిన్నటి వరకు తమ పార్టీ గుర్తుపై గెలిచిన వారే ఇప్పుడు అదే గుర్తును సవాల్ చేయడం దారుణమని మమత వ్యాఖ్యానించారు.

# రైతాంగానికి వెన్నుదన్నుగా ప్రభుత్వం

- ఎల్నినోపై రైతులకు ముందుగానే అవగాహన కల్పించాం
- పంటల ఎంపికపై ముందస్తు సూచనలు
- కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా సాధిస్తాం
- తాగునీటికే తొలి ప్రాధాన్యత
- శాసనసభలో మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 18:**

రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తోందని నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఎల్ నినోపై శాసనసభలో శుక్రవారం జరిగిన స్వల్పకాలిక చర్చలో పాల్గొంటూ ఇది రైతు ప్రభుత్వం.. అన్నదాతలను ఒంటరిగా వదలబోమన్నారు. ఎల్ నినో తీవ్రతపై ముందుగానే రైతులకు అవగాహన కల్పించామన్నారు. వర్షపాతం తగ్గే అవకాశం, సాగునీటి కొరతపై అన్నదాతలను అప్రమత్తం చేశామని తెలిపారు. రైతులు నష్టపోకుండా పంటల ఎంపికపై ముందస్తు సూచనలు ఇచ్చాం. ఆయకట్టు వారీగా నీటి లభ్యతపై ఖచ్చితమైన సమాచారం అందిస్తున్నాం. ప్రతి మంగళవారం రైతు నేస్తం ద్వారా జలాశయాల పరిస్థితిని వివరిస్తున్నాం. నీరు సరిపోని చోట పంటలు వేయమని చెప్పడం బాధ్యతారాహిత్యమవతుందన్నారు. ప్రజల తాగునీటికే ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుంది. తాగునీటి అవసరాలు తీర్చిన తరువాతే మిగులు జలాలను సాగుకు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. వచ్చే వేసవినిదృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే నీటి నిల్వలను పరిరక్షిస్తున్నామని గుర్తుచేశారు. ప్రతి ప్రాజెక్టుకు ప్రత్యేక నీటి బడ్జెట్ అమలు చేస్తున్నాం. జలాశయాల నిల్వలు, కొత్త ప్రవాహాలను పది రోజులకోసారి సమీక్షిస్తాం. శ్రీశైలంలో వినియోగయోగ్యమైన నీరు గత ఏడాది 153.56 టీఎంసీలు.. ప్రస్తుతం 61.65 టీఎంసీలే వున్నాయన్నారు. నాగార్జునసాగర్‌లో గత సంవత్సరం 174.25 టీఎంసీలుండగా ఈసారి 44.89 టీఎంసీలే వున్నాయన్నారు. జలాశయాల్లో కనిపించే మొత్తం నీరు సాగుకు అందుబాటులో ఉన్నట్లు కాదు. రాష్ట్రంలోని 44,034 చెరువుల్లో 40 శాతం పావు సామర్థ్యం కన్నా తక్కువగా నిండాయి. వాస్తవాలను దాచకుండా నీటి పరిస్థితిని ప్రజల ముందు ఉంచుతున్నాం. కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయమైన వాటాను సాధించి తీరుతామని స్పష్టం చేశారు. తెలంగాణకు రావాల్సిన ఒక్క చుక్క నీటినీ వదులుకోబోమన్నారు. కృష్ణా జలాల కోసం ట్రిబ్యునల్, కేఆర్ఎంబీ, కేంద్రం వద్ద బలంగా వాదనలు వినిపిస్తున్నామన్నారు. కృష్ణా జలాల్లో 66:34 తాత్కాలిక నిష్పత్తిని శాశ్వత హక్కుగా అంగీకరించలేదని గుర్తుచేశారు. కృష్ణా జలాల్లో 50:50 పంపిణీ కోసం తెలంగాణ పట్టుబట్టింది. మేడిగడ్డ ఏడో బ్లాక్ దెబ్బతినడంతో నీటి మళ్లింపునకు పనికిరాని పరిస్థితి ఏర్పడింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు ప్రస్తుతం నీటి నిల్వకు సురక్షితం కావని ఎన్‌డీఎస్‌ఏ స్పష్టం చేసిందన్నారు. ప్రజల ప్రాణభద్రతను పణంగా పెట్టి కాళేశ్వరం బ్యారేజీలను వినియోగించలేమన్నారు. చిన్న మరమ్మతుతోనే కాళేశ్వరాన్ని నడపవచ్చన్న బీఆర్ఎస్ వాదన సాంకేతికంగా తప్పన్నారు. ఎన్‌డీఎస్‌ఏ, సీడబ్ల్యూసీ మార్గదర్శకాల ప్రకారమే బ్యారేజీల పునరుద్ధరణ చేపడతామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో సురక్షితంగా ఉన్న లింక్-2 ద్వారా పంపింగ్ కొనసాగిస్తున్నామన్నారు.



పాలమూరురంగారెడ్డి పథకం 90 శాతం పూర్తయిందన్న బీఆర్ఎస్ ప్రచారం అవాస్తవం. కేవలం పంప్‌హౌస్‌లు నిర్మిస్తే ఎత్తిపోతల పథకం పూర్తయినట్లు కాదన్నారు. పాలమూరురంగారెడ్డిలో కాలువలు, పంపిణీ వ్యవస్థ, భూసేకరణ, పునరావాస పనులు అసంపూర్తిగా ఉన్నాయని గుర్తుచేశారు. చట్టబద్ధ అనుమతులు, మిగిలిన నిర్మాణాలు పూర్తిచేసి పాలమూరు-రంగారెడ్డిని వినియోగంలోకి తెస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ ప్రాధాన్య క్రమంలో పూర్తిచేస్తామన్నారు. కాలువల మరమ్మతులు, పంపింగ్ వ్యవస్థల పునరుద్ధరణను వేగవంతం చేస్తున్నామన్నారు. అందుబాటులో ఉన్న ప్రతి నీటి చుక్కను సమర్థంగా వినియోగిస్తామన్నారు. నిలిచిన పంటల రక్షణతోపాటు యాసంగి అవసరాలకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. ఎల్ నినోను ఆపలేకపోయినా దాని ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రైతుల పంటలు, ప్రజల తాగునీరు, రాష్ట్ర జలహక్కుల పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యమని మరోమారు స్పష్టం చేశారు.

నీటి అవసరాలకు ప్రాధాన్యత : సీతక్క

మంత్రి సీతక్క మాట్లాడుతూ వచ్చే వర్షాకాలం వరకు తాగు నీటి అవసరాలకు ఇబ్బందులు రాకుండా చూస్తున్నామన్నారు. రిజర్వాయర్ల నీటి వినియోగానికి సంబంధించి తాగు నీటికే ప్రథమ ప్రాధాన్యత నిస్తున్నాం. ప్రతిరోజూ అన్ని జలాశయాల్లోని నీటి మట్టాలను పర్యవేక్షిస్తున్నాం. ఇరిగేషన్ శాఖ వారితో వారాని కోకసారి సమన్వయ సమావేశాలు నిర్వహిస్తున్నాం.నీటి నిల్వ తగినంత అందుబాటులో లేని, ఇన్ ఫ్లోలు ఆశించనంతగా లేని రిజర్వాయర్లలో, డెడ్ స్టోరేజీ నీటిని వినియోగించుకునేందుకు వీలుగా మోటర్లను ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. రాష్ట్రంలో తాగు నీటి కోసం ప్రస్తుతం ఉపయోగిస్తున్న జలాశయాల్లో సింగూరు ఒకటే కొంత ఇబ్బందికరంగా ఉందన్నారు. ప్రస్తుతం సింగూరు ప్రాజెక్టులో నీటి నిల్వ సుమారు 75 రోజులకు సరిపోతుంది. ఆ తర్వాత వర్షాలు కురవక పోతే ఏం చేయాలి అనే ఆలోచిస్తున్నాం. సింగూరు రిజర్వాయర్‌పై 4 జిల్లాల్లోని 2,395 గ్రామీణ ఆవాసాలు , 19 పట్టణ స్థానిక సంస్థలు ఆధారపడి ఉన్నాయి. ప్రత్యామ్నాయ తాగు నీటి సరఫరా కోసం ఆవాసాల వారీగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశాం. స్థానిక నీటి వనరులైన చేతి పంపులు, సింగిల్ ఫేజ్/త్రీ ఫేజ్ పథకాలు, బావులు సిద్ధంగా ఉంచాం. స్థానిక నీటి వనరులు అందుబాటులో లేని ప్రాంతాల్లో బోర్ వెల్స్‌ను అద్దెకు తీసుకోవడం లేదా సమీపంలోని నీటి వనరుల నుంచి నీటిని తరలించడం వంటి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. కృష్ణా బేసిన్‌లో 14, బేసిన్‌లో 20 రిజర్వాయర్ల నీటిని వినియోగించుకుంటున్నామన్నారు. ఏదైనా సమస్య తలెత్తితే ప్రత్యామ్నాయ ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. వీబీజీరాంజీ.. పేరు ఏదైనా కరవు, కష్ట కాలంలో ప్రజలకు ఉపాధి కల్పించడమే ఉపాధి హామీ పథకం లక్ష్యం. అందులో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీల్లో కనీసం 60 కుటుంబాలకు పని కల్పించే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. గ్రామాల్లో పెద్ద ఎత్తున పనులు ప్రారంభించాం.



# ఒకే కెమెరాతో ఎన్నో ఉల్లంఘనలు

- ఓఆర్ఆర్‌పై సాంకేతిక నిఘా సమీక్షించిన సైబరాబాద్ సీపీ

**శేరిలింగంపల్లి,సెప్టెంబరు18 (సిరి న్యూస్):**

ఔటర్ రింగ్ రోడ్డుపై ట్రాఫిక్ ఉల్లంఘనలను అరికట్టేందుకు సాంకేతిక వ్యవస్థలను బలోపేతం చేసే దిశగా సైబరాబాద్ పోలీసులు అడుగులు వేస్తున్నారు. ఒకే కెమెరా ద్వారా పలు రకాల ఉల్లంఘనలను గుర్తించే మల్టీ వయోలేషన్ డిటెక్షన్ సిస్టమ్ (ఎంవీడీఎస్) సహా ఆధునిక పర్యవేక్షణ ఏర్పాట్లను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ శుక్రవారం హెచ్‌జీసీఎల్ కంట్రోల్ రూమ్‌లో సమీక్షించారు. రియల్‌టైమ్ నిఘా, వీడియో అనలిటిక్స్, ఆటోమేటెడ్ ఉల్లంఘనల గుర్తింపు విధానాన్ని అధికారులు సీపీకి వివరించారు. ట్రాఫిక్ క్రమశిక్షణ పెంపు, ప్రమాదాల నివారణలో సాంకేతికతను వినియోగించాలని సీపీ అధికారులతో చర్చించారు. ఓఆర్ఆర్‌పై సమర్థవంతమైన నిర్వహణ, రోడ్డు భద్రత కోసం సైబరాబాద్ పోలీసులు, హెచ్‌జీసీఎల్ సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఆర్‌బీ సీఈఓ డా. సతీందర్ సింగ్ రాణా, ప్రాజెక్ట్ హెడ్ కల్నల్ గిరీశ్వర్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బిస్వజిత్ సింగ్, సీనియర్ జీఎం చాంద్ బాషా, టోల్ జీఎం మూర్తి, ఎస్‌సీఎస్‌సీ సీఈఓ నవీద్, ట్ర యోస్ బిజినెస్ హెడ్ తదితరులు పాల్గొన్నారు.



# గణపతి నవరాత్రి ఉత్సవాల్లో ఘనంగా మహా అన్నదానం

**వెల్దుర్తి,సెప్టెంబర్ 18, (సిరి న్యూస్):**

వెల్దుర్తి మండలం కుక్కునూరు గ్రామంలో జై భీమ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు మహా అన్నదాన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై గణనాథుడిని దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకొని అనంతరం బిజెపి మండల నాయకుడు పుట్నాల విశ్వేష్,ఏర్పాటుచేసిన అన్నప్రసాదాన్ని భక్తులకు అందించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన బిజెపి మండల నాయకుడు విశ్వేషును జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ ని, జై బీమ్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ, అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు.

కాలనీవాసుల సహకారంతో యూత్ సభ్యులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఎటువంటి

అవాంఛనీయ సంఘటన జరగకుండా గణేశుని నిమజ్జన కార్యక్రమం చేసుకోవాలని నిర్వాహకుల కు సూచించారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి సర్పంచ్ ఆదర్శ్, శ్రీనివాస్ గౌడ్, స్థానిక నాయకులు, కాలనీవాసులు, యూత్ సభ్యులు, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# దేశ రాజధాని ఢిల్లీలో దారుణం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 :**

దేశ రాజధాని ఢిల్లీలో 16 ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచారం జరిపి హత్య చేసినట్లు ఆరోపణలు రావడం కలకలం రేపింది. స్వరూప్‌నగర్ ప్రాంతంలో జరిగిన ఈ ఘటనలో 19 ఏళ్ల యువకుడితోపాటు ముగ్గురు మైనర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల్లో బాలికకు పరిచయమున్న 17 ఏళ్ల బాలుడు కూడా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. పోలీసుల వివరాల ప్రకారం.. గత శుక్రవారం రాత్రి బాలిక తనకు పరిచయమున్న 17 ఏళ్ల బాలుడిని కలిసేందుకు వెళ్లింది. అనంతరం అతడు మరో ముగ్గురితో కలిసి బాలికను తీసుకెళ్లినట్లు దర్యాప్తులో తేలిందని పోలీసులు పేర్కొన్నారు. ఆమెపై నలుగురూ సామూహిక అత్యాచారానికి పాల్పడి, హత్య చేసి మృతదేహాన్ని కుషాక్ రోడ్డుకు సమీపంలోని నిర్మానుష్య ప్రాంతంలో పడేసినట్లు ఆరోపిస్తున్నారు. రెండు రోజుల తర్వాత ఆదివారం స్థానికులు బాలిక మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహం తీవ్రంగా దెబ్బతిని ఉండటంతో తొలుత గుర్తింపు కష్టమైనట్లు పోలీసులు తెలిపారు. కనీసం లింగ నిర్ధారణ చేయలేని పరిస్థితుల్లో ఉన్నట్టు పోలీసులు తెలిపారు. ఆమె మృతదేహాన్ని కుక్కలు పీక్కుతిన్నాయని, ఒక చేయి వేరుగా పడి ఉన్నట్టు గుర్తించామన్నారు. మరోవైపు.. బాలిక అదృశ్య ఘటనపై ఆమె కుటుంబ సభ్యులెవరూ ఫిర్యాదు చేయలేదని చెప్పారు. ఆమె తరచూ ఇంటి నుంచి బయటకు వెళ్లేదని, కొద్ది రోజుల తర్వాత తిరిగి వస్తుండేదని వారు చెప్పారన్నారు. పోస్టుమార్టం నివేదిక, ఇతర ఆధారాల ఆధారంగా సామూహిక అత్యాచారం, హత్య కోణంలో దర్యాప్తు చేపట్టారు. సమీప ప్రాంతాల్లోని సీసీటీవీ దృశ్యాలను పరిశీలించిన పోలీసులు నలుగురు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారిలో ఒకరికి 19 ఏళ్లు కాగా, మిగిలిన ముగ్గురు మైనర్లని పేర్కొన్నారు. బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అపహరణ, అత్యాచారం, హత్యతోపాటు పోక్సో చట్టంలోని సంబంధిత నిబంధనల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# దాంపత్య జీవితంలో జంటలు చేసే తప్పులివే..



**దాంపత్య జీవితం అనేది ప్రతి ఒక్కరి జీవితంలో చాలా ముఖ్యమైన భాగం. ప్రతి ఒక్కరికి ఇది చాలా కీలకం కూడా. జీవితం ఎన్ని సమస్యలు విసిరినా జీవిత భాగస్వామి మద్దతుగా ఉంటూ సహకరిస్తే సప్త సముద్రాలైనైనా దాటేయొచ్చని కొందరు నిపుణులు చెప్తున్నారు. అదే దాంపత్య జీవితంలో చిన్న సమస్య మొదలైనా అది జీవితం మొత్తంపై తీవ్ర ప్రభావం చూపుతుందని చెప్తున్నారు. ఈ క్రమంలోనే ప్రస్తుత కాలంలో దంపతలు మధ్య అనేక సమస్యలు వస్తున్నాయని, అవి విడాకుల వరకు తీసుకెళ్తున్నాయని నిపుణులు చెప్తున్నారు. నిజంగా అవి విడిపోవాల్సినంత పెద్ద సమస్యలు కూడా కావాలని, చాలా సందర్భాల్లో చిన్నచిన్న సమస్యలనే దంపతులిద్దరూ పెద్దది చేసుకుంటున్నారని చెప్తున్నారు. ఈ నేపథ్యంలోనే అసలు దాంపత్య జీవితంలోకి అడుగు పెట్టిన తర్వాత దంపతులు చేస్తున్న తప్పుల గురించి వివరించారు.**

**అంతేకాకుండా ఈ చిన్న చిన్న సమస్యలు కాస్తా తీవ్రతరం కావడం భార్యభర్తలు విడిపోతున్న ఘటనలు రోజురోజుకు అధికం అవుతున్నాయి. ఇవి యువతపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, వీటి కారణంగానే ప్రస్తుతం యువతలో చాలా మంది పెళ్లి చేసుకోవడానికి ఏమాత్రం ఆసక్తి చూపడం లేదని నిపుణులు చెప్తున్నారు. పైగా కొందరు పెళ్లి మాట ఎత్తితేనే చిరాకు, భయం, ఆందోళనకు చెందుతున్నట్లు కూడా నిపుణులు అంటున్నారు. అయితే వైవాహిక జీవితంలో సమస్యలు రావడం సహజమని, దానిని చూసి యువత ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్తున్నారు. వైవాహిక జీవంతో తరచుగా కొన్ని తప్పులు జరుగుతంటాయని, వాటిని నివారించుకుంటే వైవాహిక బంధం బలంగా ఉంటుందని వైద్యులు అంటున్నారు. ఇంతకీ దాంపత్య జీవితంలో తరచుగా దంపతులు చేసే తప్పులేంటంటే..**

### అభిప్రాయ బేధాలు

ఇద్దరు వ్యక్తుల మధ్య అభిప్రాయ బేధాలు రావడం సర్వసహజం. ప్రతి ఇద్దరి మధ్య ఏదో ఒక అంశంలో అభిప్రాయ విబేధాలు వస్తుంటాయి. ఇద్దరు వేరు వేరు ఆలోచనలున్న వ్యక్తులు కలిసి ఉన్నప్పుడు అభిప్రాయ భేదాలు రావడం సహజం. ఇలాంటి సందర్భంలో కూర్చుని మాట్లాడి పరిష్కరించుకోవాలి. పరస్పరం ఇద్దరూ సామరస్యంగా ఉంటే వారి సంబంధం కూడా బాగుంటుంది. సంబంధంలో ప్రేమ, స్నేహాన్ని పెంపొందించుకోవాలి.

### నమ్మకాన్ని పెంచుకోవాలి

వివాహ బంధానికి నమ్మకం పునాది లాంటిది. దాంపత్య జీవితంలో ఒకరు మరొకరిపై అధికారం చెలాయించడం సరైనది కాదు. బంధం బలంగా ఉండాలంటే ఇలాంటి మనస్తత్వాన్ని వదిలేయండి. పరస్పరం నమ్మకాన్ని పెంపొందించుకోండి. మీ భాగస్వామికి స్వేచ్ఛనివ్వండి, వారి భావాలను కూడా గౌరవించండి. అలాగైతేనే ఇది ఆరోగ్యకరమైన సంబంధం అవుతుంది.

### ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దు

మీ భాగస్వామి ఆరోగ్యాన్ని మీరు చూసుకోవాలి నిజమే, కానీ దాని కన్నా ముఖ్యమైది మీ ఆరోగ్యాన్ని మీరు చూసుకోవడం. మీ వివాహంతో పాటు, పాత అలవాట్లు, స్నేహితులు, వ్యక్తిగత ఉద్యోగం, అవకాశాలను వదులుకోకండి. ఇది మానసికంగా మిమ్మల్ని దెబ్బతీస్తుంది. దీని తాలూకా ఒత్తిడి మీ బంధాన్ని కచ్చితంగా ప్రభావితం చేస్తుంది.

### ఓపెన్‌గా మాట్లాడుకోండి

ఏది ఉన్నా మనసువిప్పి మాట్లాడుకోవడం ద్వారా 90శాతం సమస్యలు సమసిపోతాయి. అలా కాకుండా ఒక విషయాన్ని మనసులో దాచుకుంటే అది మరిన్ని సమస్యలకు దారితీస్తుంది. దంపతలు మధ్య దూరాన్ని పెంచుతుంది. మనస్పర్ధలు రాకుండా ఉండాలంటే మీ భాగస్వామికీ మీకూ మధ్య ఓపెన్ , నిజాయితీ కమ్యూనికేషన్ ఉండేలా చూసుకోండి. మనసారా ఇద్దరూ మాట్లాడుకోండి, చర్చకు ప్రాధాన్యత ఇవ్వకపోతే ఇద్దరి మధ్య దూరం ఏర్పడుతుంది. కాబట్టి ఎల్లప్పుడూ ఫ్రీగా మాట్లాడుకుంటూ సంతోషంగా ఉండండి.

### సమయం కేటాయించడం ముఖ్యం

పని ఒత్తిడి రోజూ ఉంటుంది. కానీ ఆ ఒత్తిడి మన వ్యక్తిగత జీవితంపై ప్రభావం చూపకుండా చూసుకోవాలి. పని ఒత్తిడిని కారణంగా చూపిస్తూ జీవిత భాగస్వామికి తగిన సమయం ఇవ్వకుండా ఉండకూడదు. జీవిత భాస్వామికి మనం కేటాయించే సమయమే ఇద్దరి మధ్య బంధాన్ని బలపరుస్తుంది. జీవనశైలి సమస్యల వల్ల పరస్పరం కలిసి ఉండటానికి సమయం లేదు అనిపించచ్చు. కానీ ఇది మీ వైవాహిక జీవితానికి ఎంత మాత్రం మంచిది కాదు. పరస్పరం ప్రత్యేకంగా సమయం కేటాయించుకోకపోతే భావాలను పంచుకోలేరు, మనసారా మాట్లాడుకోలేరు. ఇది బంధానికున్న విలువను తగ్గించేస్తుంది. స్పర్ధలు పెరిగి గొడవలు, చికాకులకు దారితీస్తుంది.

### సమ్యలను కలిసి పరిష్కరించుకోండి..

సమస్యలు ప్రతి ఒక్కరికి ఉంటాయి. వీటిని నీవి, నావి అని వేరు చేయకుండా మనవి అన్న ధోరణితో ముందుకు వెళ్లండి. సమస్యలో ఎవరిది ఒప్పు అని వాగ్వాదం చేసే బదులు ఆ సమస్యను ఎలా పరిష్కరించాలని ఆలోచించండి. జీవితంలో చాలా ఎత్తుపల్లాలు ఉంటాయి. కొన్నిసార్లు పెద్ద పెద్ద సమస్యలు వచ్చి పడతాయి. అటువంటి సందర్భాల్లో ఒకరిని ఒకరు నిందించుకోవడం మంచిది కాదు. బదులుగా అటువంటి సందర్భాలను కలిసి ఎదుర్కోండి. పరస్పర సహకారంతో ఇబ్బందుల నుంచి బయటపడండి.

### పరిమితులను గౌరవించండి

వివాహం అయ్యాక భాగస్వామిగా వచ్చిన వెంటనే వారిపై పరిమితులు విధించడం సరైనది కాదు. ఇలా చేయడం వల్ల ఒత్తిడి ఏర్పడుతుంది. స్వేచ్ఛకు ఆటంకం కలుగుతుంది. వ్యక్తి ఇష్టాలు, అభిప్రాయాలకు అనుగుణంగా పరిమితులను గుర్తించి ముందుకు సాగితే మంచిది.

### రొమాన్స్ ఉండనివ్వండి

వివాహం అయిన తర్వాత ఆనందం, ప్రేమ ఎల్లప్పుడూ ఇద్దరిలోనూ ఉండాలంటే భాగస్వామితో కాస్త రొమాంటిక్‌గా ఉండటం మర్చిపోకండి. అలాగే, సర్‌ప్రైజ్‌లు ఇవ్వడం కూడా ఆపకండి. అప్పుడప్పుడూ అయినా వారికి తెలియకుండా క్యాండిల్ లైట్ డిన్నర్ వంటి వాటిని ప్లాన్ చేయండి. భాగస్వామికి ఆనందంగా ఉంచేందుకు మీ వంతు ప్రయత్నం చేయడం మానుకోకండి.

### ప్రాధాన్యతలు ఇవ్వండి

ఎలాంటి భావం కలిగినా కూడా దాన్ని పంచుకునేందుకు మీ భాగస్వామికి మొదటి ప్రాధాన్యతగా ఉండనివ్వండి. సంతోషకరమైన విషయమైనా, దుఃఖకరమైన విషయమైనా, భాగస్వామికే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని గుర్తుంచుకోండి. అన్నీ వారితో పంచుకోవడం వల్ల మీ వివాహ జీవితం సంతోషకంగా ఉంటుంది.

# అవిసె గింజలు తింటే ఎన్ని ప్రయోజనాలో..!



**డైటింగ్ చేద్దామని స్టార్ట్ చేసిన వారిలో చాలా మంది తమ ఆహారంలో అవిసె గింజలు యాడ్ చేసుకుంటారు. అవేనండి ఫ్లాక్ సీడ్స్ అంటారు కదా.. బరువు తగ్గాలని అనుకునే వారు కూడా అవిసె గింజలను తీసుకుంటారు. కానీ వీటిని తినడం వల్ల కలిగే లాభాలేంటి అంటే ఎవరూ సరైన సమాధానం కాదు కదా.. మచ్చుకకు రెండు మూడు కూడా చెప్పలేరు. దానర్థం వీటి వల్ల ఆరోగ్య లాభాలు లేవని కాదు. చాలా తక్కువ మందికి తెలుసని. అవిసె గింజలు మన శరీరక ఆరోగ్యానికి, మానసిక ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. మన గుండె, ఊపిరితిత్తులను పదిలంగా ఉంచడంలో అవిసె గింజలు అద్భుతంగా పనిచేస్తాయి. అంతేకాకుండా మన నరాలు, ఎముకల బలానికి కూడా ఇవి కీలకంగా పనిచేస్తాయి. మరి అవిసె గింజల వల్ల మరెన్ని లాభాలున్నాయో ఒకసారి చూసేద్దాం.**

అవిసె గింజల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. వీటిలో ఉండే ఒమేగా 3, 6, థయామిన్, మెగ్నీషియం, కాపర్, ఫాస్పరస్ వంటివి అధికంగా ఉంటాయి. వీటిలోని ఒమెగా యాసిడ్స్ మన గుండె ఆరోగ్యానికి ఎంతో సహకరిస్తాయి. గుండె సరైన క్రమంలో కొట్టుకునేలా కూడా చేస్తాయి. ఫ్లాక్ సీడ్స్‌లో విటమిన్లు, విటమిన్ ఈ, బీ కాంప్లెక్స్, మెగ్నీషియం, ఐరన్, పొటాషియం వంటి ఖనిజాలు అధిక మోతాదులో ఉంటాయి. ఇవన్నీ కూడా మన ఎముకలు, చర్మ ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడతాయి. పొటాషియం మన నరాల బలానికి ఉపయోగపడతాయి. వీటిలో ఉండే ఐరన్.. రక్త కణాలను సమృద్ధిగా ఉంచుతాయి. శరీరం అంతటా రక్త సరఫరా సక్రమంగా జరిగేలా కూడా అవిసె గింజలు చేస్తాయి.

వీటిలో ఉండే ఫైటోకెమికల్స్, యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ వచ్చే అవకాశాలు కూడా నియంత్రిస్తాయి. ఇందులోని లిగ్నాన్స్ శరీరంలోని హార్మోన్ల సమతుల్యతను కాపాడతాయి. వీటిలో ఉండే ఒమెగా3 ఫ్యాటీ యాసిడ్లు రొమ్ము, ప్రొస్టేట్, పెద్దపేగు క్యాన్సర్లు వచ్చే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించడంలో దోహదపడతాయి.

ఫ్లాక్ సీడ్స్ మన రక్తంలోని షుగర్ లెవెల్‌స్‌ను నియంత్రించడంలో కూడా అవిసె గింజలు అద్భుతంగా పనిచేస్తాయి. వీటిలో ఉండే అధిక పీచు పదార్థం మనకు ఎక్కువసేపు ఆకలి కాకుండా కూడా ఉంచుతాయి. తద్వారా అతిగా తినడకుండా మన నోరుకట్టేసుకోవడం సాధ్యమవుతోంది. దీని వల్ల శరీరంలోని క్యాలరీల ఇన్‌టేక్ గణనీయంగా తగ్గుతుంది. అది బరువు తగ్గడం కోసం ఉపయోగపడుతుంది.

అవిసె గింజల్లో 95శాతం ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను సాఫీగా సాగేలా చేస్తుంది. అంతేకాకుండా వీటిలో రెండు రకాల ఫైబర్లు ఉంటాయి. వాటిలో ఒకటి జీర్ణక్రియ మెరుగుపరిస్తే మరొకటి చెడు కొవ్వును తగ్గించడంలో క కీలకంగా పనిచేస్తాయి. దాని కారణంగా వేగంగా బరువు తగ్గడం సాధ్యమవుతుంది. అంతేకాకుండా వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. వీటితో పాటుగా వీటిలో ఉండే ఒమెగా యాసిడ్స్, విటమిన్ ఇ రెండూ కూడా మన జుట్టుకు కూడా మేలు చేస్తాయి.

The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY, editor BADHE JAYASHREE.

www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్తపత్రిక
శనివారం
సెప్టెంబర్-19-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 253
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 5

## విఘ్నేశ్వరుని కృపతో ప్రజలందరూ చల్లగా ఉండాలి

- ఖైరతాబాద్ బడా గణేశుడు సేవలో నీలం మధు ముదిరాజ్
- బడా గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు
- నీలం మదుకు ఘన స్వాగతం ఉత్సవా కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సత్కారం

4






ప్రజా అవసరాల భూమిపై అక్రమణదారుల కన్ను

# ఖాళీ జాగా కనిపిస్తే కబ్జానే!

## పేట బస్టాండ్‌లో కాదేది కబ్జాకు అనర్హం

పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని ప్రధాన బస్టాండ్ ఆవరణలో ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజా అవసరాలు, ప్రయాణికుల సౌకర్యాలు, బస్సుల రాకపోకలకు ఉపయోగపడాల్సిన ఖాళీ స్థలాలు క్రమంగా ఆక్రమణలకు గురవుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు.. హద్దులు పెట్టడం, షెడ్లు వేయడం, నిర్మాణాలు చేపట్టడం పరి పాటిగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. అనుమతులు లేకుండానే నిర్మాణాలు చేపడుతూ మేజర్ గ్రామ పంచాయతీ ఆదాయానికి గండి కొడుతున్నారు.

(పెద్ద శంకరంపేట-సిరి న్యూస్)

- ఏటీఎం ముందు సైతం ఆక్రమణ, బస్టాండ్ ముందు దుకాణాల సముదాయం
- చోద్యం చూస్తున్న గ్రామపంచాయతీ, ఆర్టీసీ యంత్రాంగం
- బస్సుల రాకపోకలకు ఇబ్బందులు.. ప్రయాణికులకు తప్పని తిప్పలు

అనుమతులు లేకుండానే నిర్మాణాలా?





3



## రహదారి కబ్జా చేసిన వారికి
# నోటీసులు జారీ

ఇంటి ధృవపత్రాలు పరిశీలించాక త్వరలో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం

సిరి పత్రిక కథనానికి స్పందన

రామాయంపేట మున్సిపల్ కమిషనర్ రవీందర్ వెల్లడి



సిరి ఎఫెక్ట్



4

రామాయంపేట, సెప్టెంబర్ 18 (సిరి న్యూస్) రామాయంపేట పట్టణంలో రహదారి కబ్జా చేసిన వారికి మున్సిపల్ శాఖ అధికారులు నోటీసులు జారీ చేశారు. శుక్రవారం నాడు సిరి తెలుగు దినపత్రికలో ఆక్రమణ దారులకు కోమ్ముకాస్తున్న మున్సిపల్ కమిషనర్, ప్రజా రహదారిపై కాంపౌండ్ వాల్ నిర్మాణం అంటూ ప్రత్యేక కథనం రావడం జరిగింది. ఈ ప్రత్యేక కథనానికి మున్సిపల్ కమిషనర్ రవీందర్ సత్వర 0 స్పందించారు.



-మెదక్, సిరి న్యూస్

# గణేష్ నిమజ్జనం.. కారాదు విషాదం!

## వేడుకల కన్నా భద్రతే ముఖ్యం

- నిమజ్జనోత్సవాల్లో భద్రతా చర్యలే అత్యంత కీలకం
- చిన్నపాటి నిర్లక్ష్యంతో ప్రాణాలకే పెను ముప్పు
- మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి
- రహదారులపై వేలాడే విద్యుత్ వైర్లతో ప్రమాదం
- రద్దీ ప్రదేశాల్లో బాణాసంచా కాల్చడం వద్దు
- డీజేల కర్ణకఠోర శబ్దాలతో గుండె రోగులకు చేటు
- నిబంధనలు పాటించి పండుగను ప్రశాంతంగా ముగించాలి

2

వినాయక నవరాత్రుల ముగింపు వేడుకైన నిమజ్జన మహోత్సవం అత్యంత కోలాహలంగా, భక్తిశ్రద్ధలతో సాగుతుంది. 5, 7, 9, 11 రోజుల పాటు పూజలందుకున్న లంబోదరుడిని సాగనంపే వేళ చిన్నా, పెద్దా, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో రోడ్లపైకి వచ్చి నృత్యాలు చేస్తూ వేడుకల్లో మునిగితేలుతారు. అయితే ఆనందోత్సాహాల మధ్య కనీస భద్రతా నిబంధనలను విస్మరించడం వల్ల ఊహించని ప్రమాదాలు చోటుచేసుకుని నిండు ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శోభాయాత్రను విజయవంతంగా పూర్తి చేసుకోవచ్చని అధికార, పోలీసు యంత్రాంగం స్పష్టం చేస్తోంది.



జాగ్రత్తలు పాటిస్తేనే ప్రాణాలు పదిలం

# గణేష్ నిమజ్జనం.. కారాదు విషాదం!

## వేడుకల కన్నా భద్రతే ముఖ్యం

- నిమజ్జనోత్సవాల్లో భద్రతా చర్యలే అత్యంత కీలకం
- చిన్నపాటి నిర్లక్ష్యంతో ప్రాణాలకే పెను ముప్పు
- మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి
- రహదారులపై వేలాడే విద్యుత్ వైర్లతో ప్రమాదం
- రద్దీ ప్రదేశాల్లో బాణాసంచా కాల్చడం వద్దు
- డీజేల కర్ణకఠోర శబ్దాలతో గుండె రోగులకు చేటు
- నిబంధనలు పాటించి పండుగను ప్రశాంతంగా ముగించాలి

**వినాయక నవరాత్రుల ముగింపు వేడుకైన నిమజ్జన మహోత్సవం అత్యంత కోలాహలంగా, భక్తిశ్రద్ధలతో సాగుతుంది. 5, 7, 9, 11 రోజుల పాటు పూజలందుకున్న లంబోదరుడిని సాగనంపే వేళ చిన్నా, పెద్దా, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో రోడ్లపైకి వచ్చి నృత్యాలు చేస్తూ వేడుకల్లో మునిగితేలుతారు. అయితే ఆనందోత్సాహాల మధ్య కనీస భద్రతా నిబంధనలను విస్మరించడం వల్ల ఊహించని ప్రమాదాలు చోటుచేసుకుని నిండు ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. ఉత్సవాల్లో హంగామా, గొప్పల కంటే భద్రతే అత్యంత ప్రాధాన్యమని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. చిన్నపాటి ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శోభాయాత్రను విజయవంతంగా పూర్తి చేసుకోవచ్చని అధికార, పోలీసు యంత్రాంగం స్పష్టం చేస్తోంది.**

-మెదక్, సిరి న్యూస్

### విద్యుత్ వైర్లతో జాగ్రత్త

శోభాయాత్ర సాగే మార్గాన్ని ఉత్సవ కమిటీ సభ్యులు ముందే ఖరారు చేసుకుని స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. ఊరేగింపు దారిలో వేలాడే విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలి. వాహనం పైభాగంలో నిలబడే యువకులకు కరెంట్ వైర్లు తగలకుండా కర్రలతో పర్యవేక్షించాలి. ఊరేగింపు సాఫీగా సాగేందుకు కమిటీ వాలంటీర్లను నియమించి, ఒకరు ట్రాఫిక్ నియంత్రణ, మరొకరు ర్యాలీ క్రమశిక్షణను చూసుకోవాలి. వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఊరేగింపుకు ఇరువైపులా తాళ్లు పట్టుకుని బారికేడ్‌లా నడవడం వల్ల ఊరేగింపులోని చిన్నారులు, మహిళలు ప్రమాదాల బారిన పడకుండా ఉంటారు. రసాయన రంగులు కళ్లలో పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

### బాణాసంచాతో ముప్పు..

ఊరేగింపుల్లో అత్యుత్సాహంతో గుంపుల మధ్యలో, వాహనాల ముందు బాణాసంచా కాల్చడం అత్యంత ప్రమాదకరం. బాణాసంచా నిప్పురవ్వలు ఎగిరిపడి ఇతరులకు కాలిన గాయాలయ్యే ముప్పు ఉంది. కేవలం మైదాన ప్రాంతాలు, విశాలమైన స్థలాల్లో మాత్రమే బాణాసంచా కాల్చాలి. ఊరేగింపు వెంట స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యంతో పాటు ఒక బాధ్యతాయుతమైన వ్యక్తి వద్ద ప్రథమ చికిత్స పెట్టె సిద్ధంగా ఉంచుకోవాలి. చిన్నపాటి గాయాలు తగిలినా వెంటనే మందులు వేసేలా చూడాలి. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వీలుగా వైద్యారోగ్య శాఖ సమన్వయంతో అంబులెన్స్ సేవలను అందుబాటులో ఉంచుకోవాలి.



### గుండె, రక్తపోటు రోగులు జాగ్రత్త

ఊరేగింపును సకాలంలో ప్రారంభించి పగటి వెలుగులోనే ముగించేలా ప్లాన్ చేసుకోవడం ఉత్తమం. కర్ణకఠోరమైన డీజే సౌండ్లకు బదులుగా సాంప్రదాయ వాయిద్యాలు, గణేష్ భజనలు, ఆధ్యాత్మిక గీతాలను వినియోగిస్తే ఖర్చు తగ్గడమే కాకుండా



శబ్ద కాలుష్యం నివారించబడుతుంది. అధిక రక్తపోటు, గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు, పసిపిల్లలు, వృద్ధులు భారీ శబ్దాలు వచ్చే స్పీకర్లకు దూరంగా ఉండటం శ్రేయస్కరం. విపరీతమైన డెసిబుల్స్ వల్ల గుండెదడ పెరిగి గుండెపోటు వచ్చే ప్రమాదముంది.

### విగ్రహాల నిమజ్జనానికి క్రేన్లే శరణ్యం

నిమజ్జనం జరిగే చెరువులు, ప్రాజెక్టుల వద్ద అత్యంత కఠినమైన జాగ్రత్తలు అవసరం. నీటి లోతు, బురద స్వభావం తెలియకుండా అత్యుత్సాహంతో నీటిలోకి దూకడం, ఈత కొట్టడం వంటివి ప్రాణాలకే ముప్పు తెస్తాయి. భారీ విగ్రహాలను చేతులతో నిమజ్జనం చేయాలని చూడకుండా, అధికార యంత్రాంగం ఏర్పాటు చేసిన





హైడ్రాలిక్ క్రేన్లు లేదా ప్రత్యేక పడవల ద్వారా మాత్రమే క్రమపద్ధతిలో నిమజ్జనం చేయాలి. ప్రమాదాలు జరగకుండా ప్రతి ఘాట్ వద్ద లైఫ్ జాకెట్లు, రబ్బరు ట్యూబులతో కూడిన సుశిక్షితులైన గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలి.

### మత్తుకు యువత దూరంగా ఉండాలి

నిమజ్జనం వేళ కొందరు యువకులు బంగు, మద్యం, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు సేవించి



చిత్తవుతూ అల్లర్లకు, ప్రమాదాలకు కారణమవుతున్నారు. ఉత్సవాల పవిత్రతను దెబ్బతీసే ఇలాంటి మాదకద్రవ్యాల వినియోగాన్ని నిర్వాహకులు స్వచ్ఛందంగా నిషేధించాలి. మత్తులో వాహనాలు నడపడం, చెరువుల్లోకి దిగడం వల్లే ఎక్కువ ప్రాణనష్టం జరుగుతోందని అధికారులు హెచ్చరిస్తున్నారు. మత్తు పదార్థాలు విక్రయించే వారిపై, సేవించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై పోలీసులు డ్రంకెన్ డ్రైవ్, నిఘా పెంచారు. భక్తిభావంతో, పరస్పర సహకారంతో వేడుకలను ప్రశాంతంగా ముగించి తమ కుటుంబాలకు భరోసాగా నిలవాలని నిపుణులు సూచిస్తున్నారు.





**పేట బస్టాండ్‌లో కాదేది కబ్జా కు అనర్హం**

# ఖాళీ జాగా కనిపిస్తే కబ్జానే!



## ప్రజా అవసరాల భూమిపై అక్రమణదారుల కన్ను

### ఏటీఎం ముందు సైతం ఆక్రమణ, బస్టాండ్ ముందు దుకాణాల సముదాయం
### చోద్యం చూస్తున్న గ్రామపంచాయతీ, ఆర్టీసీ యంత్రాంగం
### బస్సుల రాకపోకలకు ఇబ్బందులు.. ప్రయాణికులకు తప్పని తిప్పలు

(పెద్ద శంకరంపేట - సిరి న్యూస్) బస్టాండ్ పరిధిలో గ్రామపంచాయతీ అనుమతులు లేకుండానే కొన్ని నిర్మాణాలు చేపడుతున్నారనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. నిబంధనల ప్రకారం అనుమతులు ఉన్నాయా లేవా అనే విషయాలు ఎవరికీ తెలియడం లేదు. ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలకు ఎవరు అనుమతిచ్చారు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా పాత జాతీయ రహదారి నంబర్ వన్ ఏటీఎం ముందు భాగంలో కొత్తగా ఒక డబ్బా వెలిసింది. ఈ స్థలం సైతం ఆక్రమణకు గురైన స్థలం గా చెప్పవచ్చు. బస్టాండ్ ముందు ప్రాంతంలో వెలిసిన దుకాణాల సముదాయంపై అధికారులు పూర్తి స్థాయిలో పరిశీలన చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

### కుంచించుకుపోతున్న బస్టాండ్...

బస్టాండ్ ఆవరణలోని స్థలాలు ఒక్కొక్కటిగా ఆక్రమణలకు గురవుతున్నట్లయితే భవిష్యత్తులో బస్సుల రాకపోకలు, పార్కింగ్, ప్రయాణికుల సౌకర్యాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికే రద్దీ సమయాల్లో బస్సులు బస్టాండ్ లోకి వచ్చి తిరిగి వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, కొన్ని సందర్భాల్లో రహదారి పైనే ప్రయాణికులను ఎక్కించుకోవాల్సి వస్తోందని పేర్కొంటున్నారు. దీంతో ప్రధాన రహదారిపై రద్దీ పెరగడంతో పాటు ప్రయాణికుల భద్రతపై కూడా ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రజల కోసం కేటాయించిన స్థలం తగ్గిపోతే, భవిష్యత్తులో ప్రజలకే ఇబ్బందులు తప్పవని స్థానికులు అంటున్నారు.

**పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని ప్రధాన బస్టాండ్ ఆవరణలో ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజా అవసరాలు, ప్రయాణికుల సౌకర్యాలు, బస్సుల రాకపోకలకు ఉపయోగపడాల్సిన ఖాళీ స్థలాలు క్రమంగా ఆక్రమణలకు గురవుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు.. హద్దులు పెట్టడం, షెడ్లు వేయడం, నిర్మాణాలు చేపట్టడం పరిపాటిగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. అనుమతులు లేకుండానే నిర్మాణాలు చేపడుతూ మేజర్ గ్రామ పంచాయతీ ఆదాయానికి గండి కొడుతున్నారు.**

### అధికారుల మౌనం..

బస్టాండ్ పరిసరాల్లో ఆక్రమణలపై గ్రామపంచాయతీ, ఆర్టీసీ అధికారులకు సమాచారం ఉన్నప్పటికీ తగిన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదులు వచ్చినప్పుడు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, తు తు మంత్రం గా పరిశీలించి వెళ్తున్నారు. మినహా ఎవరి పై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ప్రభుత్వ స్థలాలను గుర్తించి, హద్దులు ఏర్పాటు చేయాల్సిన అధికారులు కేవలం కంటి తుడుపు చర్యలకే పరిమితమవుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపిస్తే ఆక్రమణలు మరింత విస్తరించే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఒక్క బస్టాండ్ స్థలానికి సంబంధించిన సమస్య కాదని, ప్రజా ఆస్తుల పరిరక్షణకు సంబంధించిన అంశమని వారు పేర్కొంటున్నారు. హద్దులు నిర్ణయించి, ఆక్రమణలు తొలగించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. బస్టాండ్ పరిధిలోని మొత్తం ప్రభుత్వ భూమిని అధికారులు సర్వే చేసి, అధికారిక హద్దులను స్పష్టంగా ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. అనుమతులు లేకుండా నిర్మించిన నిర్మాణాలు, ఆక్రమణలకు గురైన స్థలాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. బస్టాండ్ భూములను భవిష్యత్ అవసరాల కోసం రక్షించడం తో పాటు, ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా బస్సుల రాకపోకలకు తగిన స్థలం అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పెద్ద శంకరంపేట బస్టాండ్ పరిధి లో సమగ్ర స్థల పరిశీలన నిర్వహించి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని స్థాని కులు కోరుతున్నారు. అధికారులు స్పందించక పోతే సమస్యను ఉన్నత స్థాయికి తీసుకెళ్లి ప్రజా ఉద్యమానికి సిద్ధమవుతామని స్థానిక యువత, ప్రయాణికులు హెచ్చరిస్తున్నారు.

## అనుమతులు లేకుండానే నిర్మాణాలా?









# రహదారి కబ్జా చేసిన వారికి నోటీసులు జారీ




**ఇంటి ధృవపత్రాలు పరిశీలించాక త్వరలో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం రామాయంపేట మున్సిపల్ కమిషనర్ రవీందర్ వెల్లడి**

**సిరి పత్రిక కథనానికి స్పందన**

**రామాయంపేట, సెప్టెంబర్ 18 (సిరి న్యూస్)** రామాయంపేట పట్టణంలో రహదారి కబ్జా చేసిన వారికి మున్సిపల్ శాఖ అధికారులు నోటీసులు జారీ చేశారు. శుక్రవారం నాడు సిరి తెలుగు దినపత్రికలో ఆక్రమణ దారులకు కోమ్ముకాస్తున్న మున్సిపల్ కమిషనర్, ప్రజా రహదారిపై కాంపౌండ్ వాల్ నిర్మాణం అంటూ ప్రత్యేక కథనం రావడం జరిగింది. ఈ ప్రత్యేక కథనానికి మున్సిపల్ కమిషనర్ రవీందర్ సత్వర 0 స్పందించారు. రామాయంపేట పట్టణములోని మల్లన్న కాలనీలో నివాసముంటున్న కస్తూరి రజిత భర్త యాదగిరి వారి ఇంటి పక్కనే ఉన్న ప్రభుత్వ రహదారినీ అక్రమంగా ఆక్రమించుకున్న విషయాన్ని తెలుసుకొని నోటీసులు జారీ చేశామని తెలిపారు. ఇంటి నిర్మాణానికి తీసుకున్న అన్ని రకాల అనుమతి పత్రాలను మూడు రోజుల్లో గా తమకు అందజేయాలని యజమానులకు నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. వారు సమర్పించిన ఇంటి పత్రాలను పరిశీలించిన అనంతరం చట్ట ప్రకారంగా తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో అనుమతుల మేరకు ఇల్లు నిర్మించుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని రవీందర్ హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ రవీందర్ వెంట టౌన్ ప్లానింగ్ అధికారి గణేష్, జూనియర్ అసిస్టెంట్ శివరాజు తదితర సిబ్బంది ఉన్నారు.


శుక్రవారం | www.siridaily.com | సిరి | 5

ఆక్రమణదారులకు కొమ్ముకాస్తున్న మున్సిపల్ కమిషనర్?







# విఘ్నేశ్వరుని కృపతో ప్రజలందరూ చల్లగా ఉండాలి

- ఖైరతాబాద్ బడా గణేశుడు సేవలో నీలం మధు ముదిరాజ్
- బడా గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు
- నీలం మదుకు ఘన స్వాగతం ఉత్సవా కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సత్కారం

**పటాన్ చెరు సెప్టెంబర్ 18 సిరి న్యూస్ :** హైదరాబాద్లోని సుప్రసిద్ధ ఖైరతాబాద్ బడా గణేశుడిని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలంమధు ముదిరాజ్ శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజా సంక్షేమం, ఆ విఘ్నేశ్వరుడి దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు సుఖశాంతులతో విలసిల్లాలని ఆయన ఆకాంక్షించారు. దర్శనం అనంతరం ఆలయ నిర్వాహకులు నీలం మధుకు తీర్థ ప్రసాదాలు అందించి వేద ఆశీర్వచనాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షలాది భక్తుల రాక, నవరాత్రుల కాలంలో తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ విదేశాల నుంచి రోజుకు లక్షలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు. భారీ లడ్డు నైవేద్యం, విఘ్నేశ్వరుడి చేతిలో ఉంచే అతిపెద్ద శోభయ మానమైన మహా లడ్డు ప్రసాదం ఈ మండపానికి ప్రత్యేక ఆకర్షణ, అని అన్నారు. కోరికలు తీర్చే దేవుడు, భక్తులు మనస్ఫూర్తిగా మొక్కుకుంటే విఘ్నాలు తొలగి సుఖశాంతులు చేకూరుస్తాడని భక్తుల బలమైన విశ్వాసం అని అన్నారు. ఎత్తు మరియు పరిమాణం, ప్రతి సంవత్సరం ప్రత్యేక భావన లేదా రూపాంతరంతో ఎత్తైన విగ్రహాన్ని ప్రతిష్టించడం ఈ గణనాథుడి ప్రధాన ప్రత్యేకత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఎన్ఎమ్ఆర్ యువసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




